ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
16.9.2025
సంపుటి : 21
సంచిక : 362
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ ప్రధాని



**తిరుమల:** భారత్ పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తొలుత తిరుమల చేరుకున్న ప్రధాని దంపతులకు మహాద్వారం వద్ద తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఏకే సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ప్రధాని వెంట ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.. మంత్రి ఆనం, ఛైర్మన్ ➤ 2వ పేజీలో..







## యూరియా వాడకం
# తగ్గించండి

**క్యాన్సర్‌కు అదే ప్రధాన కారణం**

**యూరియా తగ్గిస్తే 800 నగదు ప్రోత్సాహకం**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ప్రకటన**

**అమరావతి, (నినాదం):** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను

## అభివృద్ధి,సంక్షేమం వైపుగా కృషి

- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని
- కలెక్టర్లు స్మార్ట్ వర్క్ అలవాటు చేసుకోవాలి
- స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యం కోసం పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు

## వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు

- సాంకేతికతను ప్రజలకు చేరు(వచేశాం
- ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు
- సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

మిగతా 2వ పేజీలో..

### సమాజాభివృద్ధికి మహిళా
## సాధికారతే ముఖ్యం

**వారితో కుటుంబమే కాదు.. సమాజపురోగతీ సాధ్యం**

**మహిళా సాధికారిత సదస్సులో గవర్నర్ నజీర్**





**తిరుపతి, (నినాదం):** మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు.తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివా హాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు.

# మహిళలంతా
## కలసికట్టుగా నడవాలి

- అప్పడే మహిళా సాధికారత సాధ్యం
- మహిళా సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- ముందుడి నడిపిస్తున్న మహిళలు
- అభివృద్ధిలో వారిదే అగ్రభాగం
- మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి

**తిరుపతి, (నినాదం):** మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వారు ముందున్న వ్యవహారాల్లో అభివృద్ధి సాగుతోందన్నారు. వారు చొరవ తీసుకుంటే ఏ పనైనా పూర్తి చేయగలని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటు-న్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరా వతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు.

### చట్టబద్ధత లోపిస్తే మొత్తం
## ప్రక్రియను రద్దు చేస్తాం

**బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు**

**కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక**



## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకీలక ఆదేశాలు

పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు

చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ

వక్ఫ్ సవరణచట్టం-2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్ల పాటు ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివే సింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై ➤ 2వ

### అమెరికాను సురక్షితం
## చేయడమే లక్ష్యం

**నాగమల్లయ్య హత్యపై తీవ్రంగా స్పందించిన ట్రంప్**



2

### తిరుమల బ్రహ్మోత్సవాల్లో
## కట్టుదిట్టమైన భద్రత

**పోలీస్, విజిలెన్స్ అధికారులతో అదనపు ఈవో సమీక్ష**



**తిరుమల,(నినాదం):** ఈనెల 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం తిరుపతి ఎస్పీ ఎల్. సుబ్బరాయుడుతో కలిసి విజిలెన్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల

### మహిళల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

**బాలికా విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలిందే**

**జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా**



**తిరుపతి, (నినాదం):** మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక ➤ 2వ పేజీలో..

### పిచ్చిపిచ్చిగా మాట్లాడితే
## మొహం పచ్చడవుద్ది

2

**ఫ్రీ బస్ ఎఫెక్ట్‌తో కొట్టుకున్న మహిళలు**

## వృత్తి కాలేజీల బంద్

**ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన**

**సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష**



2

## పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ



- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్, (నినాదం) :వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి ➤ 2వ పేజీలో..

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

**అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం**

హైదరాబాద్, (నినాదం) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ➤ 2వ పేజీలో..



## సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లుఅ అని అన్నారు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది. భారత రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువ. విద్య ద్వారానే వారికి సాధికారత సాధ్యం అవుతుందని గవర్నర్ అన్నారు.

## అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం

**వాషింగ్టన్:** అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్‌లో భారతీయుడు చంద్ర నాగమల్ల య్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్‌లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు. గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్ అమెరికాలో నివసించేందుకు దోహదపడిందని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్ మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

### మహిళల భాగస్వామ్యంతోనే
## వికసిత్ భారత్ సాధ్యం

సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు. మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్య్రం సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కమిటీ-లు ప్రణాళికలు రూపొందించాలి. దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామీణ స్థాయి నుంచే మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీ-లు ఏర్పాటు చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేం' అని ఓం బిర్లా అన్నారు.

### పకడ్బందీగా వీధి
## దీపాల నిర్వహణ

సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ-వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచా యతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు-, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు-ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# యూరియా వాడకం తగ్గించండి

అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరి యా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

**అభివృద్ధి,సంక్షేమం వైపుగా కృషి**

ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు. జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ఏకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం అన్నారు. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు. టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్-2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం వృద్ధిరేటు- 10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదని చంద్రబాబు అన్నారు.

**వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు**

వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వారా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించుకోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి.ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు. 50 శాతం మహిళలను వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం - స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుందన్నారు. ఈ పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దీపం - 2 పథకం ద్వారా.. ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్‌ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో రాయలసీమ అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం.. ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. ప్రపంచంలోని నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే.. అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను వంద రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలన్నారు. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, సిఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# వృత్తి కాలేజీల బంద్

**హైదరాబాద్, (నినాదం):** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు- స్పష్టంగా తేలినట్టు- తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు- దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా,

కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు

- నగరంలో అనేక చోట్ల ఇలాంటి కబ్జాల వల్లనే ప్రమాదాలు
- మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

**హైదరాబాద్:** భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది. అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతి చెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు- వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు.

## పిచ్చిపిచ్చిగా మాట్లాడితే మొహం పచ్చడవుద్ది..

ఉచిత బస్సు ప్రయాణంతో ఏపీలో కూడా మహిళల సిగపట్లు తప్పడం లేదు. స్త్రీ శక్తి స్కీమ్ ప్రారంభమైన మరుసటి రోజు నుంచే బస్సులో ఆడవాళ్లు కొట్టుకుంటున్న ఘటనలు బయటకొస్తున్నాయి. తాజాగా ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహిళలు వాగ్వాదానికి దిగారు. అది కాస్త బాటిళ్లతో కొట్టుకునే స్థాయికి వెళ్లింది. ఎన్టీఆర్ జిల్లాలో సీట్ల కోసం ఫైటింగ్ చేసిన వీడియో ఇప్పుడు ఒకటి సోష ల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారి ఆలయానికి భారీగా భక్తులు తరలి వస్తుంటారు. అలా పెనుగంచిప్రోలు నుంచి విజయ వాడకు బయల్దేరిన బస్సులో దాదాపు 60 మంది ప్రయా ణికులు ఉన్నారు. ఉచిత బస్సు పథకం ఎఫెక్ట్‌తో చాలా మంది మహిళలే ఆ బస్సులో ప్రయాణించారు. ఈ క్రమం లో సీటు దొరకని మహిళ.. కూర్చున్నవారిపై అవాకులు చెవాకులు పేలారు. అవి విన్న మహిళా ప్రయాణికురాలు ఆమెతో వాగ్వాదానికి దిగారు. పిచ్చి పిచ్చి మాటలు మా ట్లాడితే మొహం పచ్చడి చేస్తా అంటూ సీటులో కూర్చున్న మహిళ లేచి మరి గొడవకు దిగింది. అప్పుడు నిల్చున్న ఆమె మరింత రెచ్చిపోయి బూతులు తిట్టింది. దీంతో ఆగ్రహానికి గురైన సీటు దొరికిన మహిళ.. తన దగ్గర ఉన్న బాటిల్‌తో కొట్టింది. అలా ఇద్దరు కూడా బాటిళ్లతో కొట్టుకున్నారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న
## మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర

బీఆర్ నాయుడు, ఈవో సింఘాల్ ఆ దంపతులకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. సెప్టెంబర్ 9న భారత్ పర్యటనకు విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర.. సెప్టెంబర్ 11న ప్రధాని నరేంద్ర మోదీతో వారణాసిలో భేటీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భారత సంతతి ప్రజలు అధికంగా ఉండే మారిషస్‌కు మన దేశం రూ.5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు తీర ప్రాంత భద్రత వంటి 7 కీలక ఒప్పందాలను ఆ దేశంతో కుదుర్చుకుంది. భారత్‌లో నవీన్ చంద్ర పర్యటన ఈ నెల 16తో ముగియనుంది.

### చట్టబద్ధత లోపిస్తే మొత్తం
## ప్రక్రియను రద్దు చేస్తాం

**న్యూఢిల్లీ, (నినాదం) :** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకీలక ఆదేశాలు

మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు- ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

## మరికొందరు ఐఎఎస్, ఐపిఎస్‌ల బదిలీ

**అమరావతి, (నినాదం):** ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హ బ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టు-బడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫో ర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐపిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ- తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటు-ందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైప్రాక్షిక కమిటీ-ని కూడా పునరుద్దరిస్తున్నట్లు- తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలి స్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రత

భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు- తెలియజేశారు. భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా రోజుకు సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించవచ్చని చెప్పారు. తిరుపతిలోని 23 పార్కింగ్ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు- వెల్లడించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుండి 2 లక్షల వరకు భక్తులు కూర్చునే సదుపాయం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్ -టైమ్ మానిటరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి, రాజ్యాంగపరమైన అధినేతలు, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక ఎంట్రీ-, ఎగ్జిట్ ఎ÷-లాన్ సిద్ధం చేస్తున్నట్లు- చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వెంటనే కౌంటర్ చేసేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు- తెలియజేశారు. వీలైనంత వరకు సురక్షితమైన పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ సేవలను వినియోగించు కోవాలని ఈ సందర్భంగా అదనపు ఈవో భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, అదనపు ఎస్పీ శ్రీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పూజారుల అంగీకారంతోనే గద్దెల ప్రాంతంలో మార్పిడి

**దేవుని పేరు చెప్పి రాజకీయాలు చేయడం మానుకోవాలి**

**డిపిఆర్ పూర్తిగా కాగానే ముఖ్యమంత్రి ముందు నిర్ణయం**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు), (నినాదం):** మేడారం పూజారుల అంగీకారం మేరకు సమ్మక్క సారలమ్మ గద్దెలను నూతన టెక్నాలజీతో పనులు నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ (గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ నిర్మాణం కోసం భూమిని అప్పగించిన 41 మంది కి ఇంచర్ల లోని వికో పార్కు వద్ద ప్రభుత్వ భూమిని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి పట్టాలను అందజేశారు. తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో గిరిజన పూజారులు, ఆర్కిటెక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు లతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. గిరిజన గోత్రాలు పూజ ఆచారాల ప్రకారం అమ్మవార్ల వద్ద పూజారుల అంగీకారం పూర్తయిన అనంతరమే గద్దెల ప్రాంతంలో నూతన టెక్నాలజీతో పనులు ప్రారంభిస్తామని, పూర్తిస్థాయిలో డిపిఆర్ పూర్తి కాగానే సీఎం ముందు సమావేశమై పూర్తి నిర్ణయాలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోకుండా పలు గ్రామాల గుండా రోడ్డు విస్తరణ పనులు చేయడమే కాకుండా డైవర్షన్ రోడ్లను ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారులు తయారు చేస్తున్నారని తెలిపారు. జాతర సందర్భంగా రైతులకు ఎలాంటి అన్యాయం చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని గత జాతర సందర్భంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. గత కొద్ది రోజులుగా గిరిజన పూజారులు దేవదాయ శాఖ అధికారులతో ఆర్కి టెక్ లాజి అధికారులతో సమావేశం నిర్వహించడంతో ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. పూర్తిస్థాయిలో డిపిఆర్ తయారైన అనంతరమే పనులు వేగవంతం చేసి జాతరకు పక్షం రోజుల ముందే పనులు ముగిస్తామని గిరిజన పూజారులు భక్తులు విశ్వాసం దెబ్బతినకుండా ఆలోచనలు చేస్తున్నామని, 1000 సంవత్సరాలు నిలిచిపోయేలా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని పనుల ప్రారంభం ప్రారంభించాముందే పలువురు పలు రకాల ఆరోపణలు చేయడం బిడ్డలుగా ఉందని ఆమె అన్నారు. ములుగు జిల్లా ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ప్రాంతంగా తెర కెక్కిందని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ దట్టమైన అడవి ప్రాంతంతో పాటు పలు రకాల పర్యటక ప్రాంతాలు పర్యటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని ఆమె వివరించారు. గద్దెలపై రాజకీయం చేయడం మానుకోవాలి, దేవుని దగ్గర రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు.

**గద్దెల ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు..**
**- ఎంపీ బలరాం నాయక్**

చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రపంచ వ్యాప్తంగా అమ్మవార్ల ప్రాముఖ్యత సంతరించుకున్నందున ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసి పనులను ప్రారంభించడం జరుగుతుందని మేడారం ప్రాంతంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్, ఆర్డిఓ వెంకటేష్, ఆయిల్ ఫామ్ రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093,

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ జటోత్ యాకుబ్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి జటోత్ సునీత ...సహ-రుణగ్రహీత ఇంటి నెం. 3-76, పాపాయిపేట, పాపాయిపేట, పాపాయిపేట, సెమీఅర్బన్, చెన్నారావ్‌పేట, తెలంగాణ ఇండియా - 506332 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-76, పాపయ్యపేట గ్రా॥, చెన్నారావ్‌పేట మం॥, వరంగల్, నర్సంపేట, సెమీఅర్బన్, నర్సంపేట, తెలంగాణ ఇండియా - 506332. రుణ ఖాతా నెంబ. AP/WGL/WRNG/A000000784. | 10.06.2025 రూ. 7,03,096/- | 10.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. నర్సంపేట పరిధిలోని తెలంగాణ - 506132, వరంగల్ జిల్లా, చెన్నారావ్‌పేట మం॥, పాపయ్యపేట గ్రా॥, 295.135 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 246.82 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన భూమి మరియు ఆర్‌సిసి భవనము ఇంటి నెం. 3-76 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇల్లు మరియు కోరె రవి యొక్క ఖాళీ భూమి, పడమర: జిపి సి.సి. రోడ్డు, ఉత్తరం: జటోత్ బద్రు యొక్క ఖాళీ ప్రదేశం & ఇల్లు, దక్షిణం: జటోత్ యాకుబ్ యొక్క భూమి & సొంత రోడ్డు. | | |
| 2 | 1. శ్రీ లక్కపెల్లి నాగరాజు ...రుణగ్రహీత, 2. శ్రీమతి లక్కపెల్లి భవాని ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 5-37డి, బోడమాణిక్యం తాండ గ్రా॥, చెన్నారావ్‌పేట మం॥, వరంగల్ జిల్లా, బోడమాణిక్యం తాండ, వరంగల్, రూరల్, వరంగల్, తెలంగాణ, ఇండియా - 506332. రుణ ఖాతా నెంబ. AP-WGL-WRNG-A000000347. | 17.06.2025 రూ. 9,15,826/- | 10.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్.ఆర్.ఓ. నర్సంపేట పరిధిలోని తెలంగాణ - 506332, వరంగల్ జిల్లా, చెన్నారావ్‌పేట మం॥, బోడ మాణిక్యం తాండ గ్రా॥, 242 చ॥గ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్‌తో నిర్మించబడిన భూమి మరియు ఆర్.సి.సి. నివాస భవనం డోర్ నెం. 5-37డి ఆధార్ నెం. 6880 8226 8139 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బోడ మాణిక్యం తాండ నుండి నక్కలగుట్ట రోడ్డు, పడమర: బోడ ఈరమ్మ యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: బోడ బుజ్జి యొక్క ఖాళీ భూమి, దక్షిణం: బోడ ఈరమ్మ యొక్క ఖాళీ భూమి. | | |
| 3 | 1. శ్రీ ఉస్కెల గంగాధర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి ఉస్కెల లక్ష్మి ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-72/1, మొగిలిపేట, మల్, 3-72-1, మెట్‌పల్లి, సెమీఅర్బన్, మెట్‌పల్లి, తెలంగాణ, ఇండియా - 505331. రుణ ఖాతా నెంబ. AP-WGL-KRNR-A000001199. | 17.06.2025 రూ. 15,35,569/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): (టి.ఎస్), రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, జెడ్.పి. జగిత్యాల, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మెట్‌పల్లి, మొగిలిపేట గ్రా॥ పంచాయతీ పరిధి మరియు జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మం॥, మొగిలిపేట గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 238.88 చ॥గ॥లు లేదా 199.73 చ॥మీ॥ల విస్తీర్ణములో 1085.75 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. & టైల్డ్ రూఫ్ ఇంటి డోర్ నెం. 3-72/1 మరింత ప్రత్యేంగా ప్రస్తావించబడింది యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 18 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: చాకలి తుక్కయ్య ఇల్లు, ఉత్తరం: కొత్తూరి లింబాద్రి ఇల్లు, దక్షిణం: గెల్లె పెద్దులు ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ రామ్‌మోహన్ రెడ్డి గార్లపాటి ...రుణగ్రహీత, 2. శ్రీమతి రజిత గార్లపాటి ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 6-1-240, ఫ్లాట్ నెం. 203, ఖానాపురం హవేలి, ఖమ్మం, మెయిన్ రోడ్, అర్బన్, ఖమ్మం (అర్బన్), తెలంగాణ, ఇండియా - 507002. రుణ ఖాతా నెంబ. AP-WGL-KMAM-A000000346. | 17.06.2025 రూ. 19,99,960/- | 11.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి & జిల్లా, VDO's కాలనీ వద్ద సర్వే నెం. 277, 272 & 273, ప్లాట్ నెం. 54,55 & 58 లలో 999.66 చ॥అ॥లలో 29.40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా గల "వీకె సంస్కృతి నందు 1165.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) గల కార్ పార్కింగ్‌తో పాటు 3వ అంతస్తులోని నివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం 203లోని ఇంటి నెం. 15-11-240/403 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: 6 అడుగుల వెడల్పు కారిడార్. | | |
| 5 | 1. శ్రీ చెట్ల రమేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి చెట్ల స్వప్న ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-46, వెల్గొండ, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్ టిడబ్ల్యు, తెలంగాణ, ఇండియా - 505454 మరియు ఇక్కడ కూడా: సర్వే నెం. 648-1-15, ధర్మపురం గ్రా॥ & మం॥, జగిత్యాల జిల్లా, ధర్మపురి, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505454. రుణ ఖాతా నెంబ. AP-KRM-PDPL-A000000140. | 17.06.2025 రూ. 36,58,291/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికారపరిధిలోని, ధర్మపురి మున్సిపాలిటీ పరిధి క్రింద, ధర్మపురి టౌన్ మరియు మం॥, జగిత్యాల రోడ్డు వద్ద సర్వే నెం. 648/1/15 (మునుపటి సర్వే నెం. 648/1)లో భూమి విస్తీర్ణము 390.39 చ॥గ॥లు లేదా 326.41 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 528.66 చ॥అ॥లు, ఆర్.సి.సి. రూఫ్ మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 528.66 చ॥అ॥లు, ఆర్.సి.సి. రూఫ్ రెండవ అంతస్తు ప్లింత్ ఏరియా 528.66 చ॥అ॥లు గల ఆర్.సి.సి. రూఫ్ ఆస్తి ఇంటి నెం. 6-42సి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గునిశెట్టి అంజన్న స్థలం, పడమర: చెట్ల మహేష్ మరియు టేకుమట్ల ప్రభాకర్ స్థలం, ఉత్తరం: ప్రభుత్వ కాలేజ్ స్థలం, దక్షిణం: 100 అడుగుల వెడల్పు రోడ్డు & చెట్ల మహేష్ స్థలం. | | |
| 6 | 1. శ్రీ బాస సురేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బాస హరిత ...సహ-రుణగ్రహీత, 2-59-1, తిమ్మాపూర్, మెయిన్ రోడ్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505455 మరియు ఇక్కడ కూడా: ఇంటి నెం. 2-59-2, రఘరాము కోట, తిమ్మాపూర్, జగిత్యాల, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505455. రుణ ఖాతా నెంబ. AP-KRM-JGTL-A000000432. | 17.06.2025 రూ. 6,48,205/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధిలోని, తిమ్మాపూర్ జి.పి పరిధి క్రింద, జగిత్యాల రూరల్ మం॥, తిమ్మాపూర్ గ్రా॥ వద్ద మొత్తం ఏరియా 76.00 చ॥గ॥లు లేదా 63.54 చ॥మీ॥లు మరియు ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా 579.37 చ॥అ॥లు గల గృహము ఇంటి నెం. 2-59/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: అనుగుర్తి నారాయణ ఇల్లు, ఉత్తరం: బస జాలపతి ఇల్లు, దక్షిణం: అనుగుర్తి నారాయణ భూమి. | | |
| 7 | 1. శ్రీ కస్తూరి ప్రభాకర్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి కస్తూరి లక్ష్మి ...సహ-రుణగ్రహీత, 2-2-6-సి, విద్యానగర్, మల్లియాల్, మల్లియాల్, అర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505452. రుణ ఖాతా నెంబ. AP-KRM-JGTL-A000000281 & AP-WGL-DRMM-A000000069. | 17.06.2025 రూ. 14,37,182/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మల్లియాల్ అధికార పరిధిలోని మరియు జగిత్యాల జిల్లా, మల్లియాల్ మం॥, మల్లియాల్ జిపి, మల్లియాల్ శివారు వద్ద మొత్తం ఏరియా 106.44 చ॥గ॥లు లేదా 88.99 చ॥మీ॥ల విస్తీములోని కూల్చివేసిన ఖాళీ స్థలంలో ఉన్న ఆస్తి ఇంటి నెం. 2-2-6/సి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: నల్ల కొమురయ్య ఇల్లు, పడమర: కస్తూరి ప్రసాద్ ఖాళీ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: గాలిపెల్లి ఆంజనేయులు ఇల్లు. | | |
| 8 | 1. శ్రీ బుదారపు రమేష్ ...రుణగ్రహీత, 2. శ్రీమతి బుదారపు భారతి ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ బుదారపు మనోజ్ ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 6-36, మెయిన్ రోడ్డు దగ్గర, నాచుపల్లి, కొడిమైల్ మం॥, జగిత్యాల, తెలంగాణ - 505501, నాచుపల్లి, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505501. రుణ ఖాతా నెంబ. AP-KRM-JGTL-A000000133. | 17.06.2025 రూ. 13,35,796/- | 13.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్ఓ మల్లియాల్, జగిత్యాల జిల్లా, కొడిమ్యాల్ మం॥, నాచుపల్లి గ్రా॥ వద్ద ఏరియా టైల్డ్ రూఫ్ ఇంటి నెం. 6-36 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయతీ దారి, దక్షిణం: గంప లింగమ్మ ఖాళీ స్థలం & జంగం శ్యామల ఇల్లు, తూర్పు: జంగం శ్యామల ఇల్లు, పడమర: మటూరి వేణు ఇల్లు & ఆకునూరి చంద్రయ్య ఖాళీ ప్రదేశం. | | |
| 9 | 1. శ్రీ మద్దుల రామకృష్ణా రెడ్డి ...రుణగ్రహీత, 2. శ్రీమతి మద్దుల కవిత ...సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-10, నాగంపేట, దామ్మన్నపేట, కరీంనగర్, నాగంపేట, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505304 మరియు ఇక్కడ కూడా: సర్వే నెం. 130బి-2 & 130బి-1 మరియు ప్లాట్ నెం. 12 (ఉత్తరం వైపు), "నర్సింహా ఎన్‌క్లేవ్" బస్టాండ్ ఏరియా వద్ద ఎల్లారెడ్డిపేట లోని సద్దిమద్దులవాడ, ఎల్లారెడ్డిపేట మం॥, రాజన్న సిరిసిల్ల జిల్లా, సద్దిమద్దులవాడ, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. రుణ ఖాతా నెంబ. AP-KRM-VMLD-A000000183. | 17.06.2025 రూ. 25,10,363/- | 15.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ పరిధి మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, ఎల్లారెడ్డిపేట మం॥, ఎల్లారెడ్డిపేటలోని సద్దిమద్దులవాడ, బస్టాండ్ ఏరియా వద్ద సర్వే నెంబ. 130బి/2 & 1308/1 మరియు ప్లాట్ నెం. 12 (ఉత్తరం వైపు)లోని "నరసింహా ఎన్‌క్లేవ్" నందు మొత్తం ఏరియా 180 చ॥గ॥లు దానికి సమానమైన 151.20 చ॥మీ॥లు (ప్లింత్ ఏరియా: గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు, మొదటి అంతస్తు 1000 చ॥అ॥లు & ప్రహారిగోడ: 165.08 అడుగులు గల గ్రామ పంచాయతీ నెం. 10-184ఎ/4ఎ1 కలిగిన ఖాళీ ప్రదేశము ఉన్న జి+1 ఆర్.సి.సి. భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆంద్రాల రవీందర్ రావ్ ప్లాట్ నెం. 13, దక్షిణం: ఎలగందుల వివేక్ ప్లాట్ నెం. 1 (దక్షిణ భాగము)లోని మిగిలిన భాగము, తూర్పు: నర్ర సృజన్ కుమార్ ప్లాట్ నెం. 3, పడమర: 33' వెడల్పు రోడ్డు. | | |
| 10 | 1. శ్రీ మాటోరి సదానందం ...రుణగ్రహీత, 2. శ్రీమతి మాటూరి రాధిక ...సహ-రుణగ్రహీత, 2-30/2, కుచ్చనపల్లి, కుచ్చనపల్లి, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505467. రుణ ఖాతా నెంబ. AP/WGL/KRNR/A000000769. | 10.06.2025 రూ. 13,64,077/- | 12.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట మరియు సబ్ రిజిస్ట్రార్ హుస్నాబాద్, సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మం॥, కుచ్చనపల్లి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 434లో మొత్తం 191.16 చ॥గ॥లు లేదా 159.80 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి ప్లింత్ 584.64 చ॥అ॥లు లేదా 64.96 చ॥గ॥లు లేదా 54.30 చ॥మీ॥లు గల ఆర్.సి.సి. గృహము ఇంటి నెం. 2-30/2 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బద్దిపడిగ అనసూర్య ఇంటి నెం. 2-30/4, పడమర: 30'-00" వెడల్పు రోడ్డు, ఉత్తరం: నిమ్మకంటి మల్లయ్య & కూరెల్ల శ్రీనివాస్ ల ప్లాటు, దక్షిణం: నిమ్మకంటి ఓడయ్య ఇంటి నెం. 2-30/1. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 16.09.2025, (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ప్రజాపాలన దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** సెప్టెంబర్ 17న వనపర్తి జిల్లాలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 న ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఐడిఒసి ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా చీఫ్ విప్ తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రజాపాలన వేడుకల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## ఐటిఐ కోర్సులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

**జిల్లా కన్వీనర్ కే.రమేష్ బాబు**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ,ఏటీసీ లో ఖాళీగా ఉన్న కోర్సులకు అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీ జిల్లా కన్వీనర్ కే.రమేష్ బాబు కోరారు. 2025- 26, 27 సంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో ఖాళీగా ఉన్న కోర్సులకు ప్రభుత్వం రెండవసారి దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ఆయన చెప్పారు. అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారం అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల15 నుండి 30 వరకు అవకాశం ఉంటుందని చెప్పారు. వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ,ఏటిసి నందు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆర్ఎంపి వైద్యం వికటించి విద్యార్థిని మృతి



**కోదాడ, సెప్టెంబర్ 15(నినాదం):** ఆర్ఎంపి వైద్యం వికటించి విద్యార్థిని మృతి చెందిన ఘటన చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బంధువులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మేళ్లచెరువు మండలానికి చెందిన సుహాన(14) బేతవోలులోని తన అమ్మమ్మ వాళ్ళ ఇంట్లో ఉంటూ, నడిగూడెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతుంది. మూడు రోజుల క్రితం జ్వరం కారణంగా హాస్టల్ నుంచి ఇంటికి తీసుకొచ్చి, బేతవోలు గ్రామానికి చెందిన స్థానిక ఆర్ఎంపి వద్ద చూపించారు. సోమవారం సైతం జ్వరం తీవ్రంగా ఉండడంతో అదే ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా ఆర్ఎంపి అందుబాటులో లేరు. దీంతో మరొక ఆర్ఎంపీ వద్దకు వెళ్లారు. ఆర్.ఎం.పి ఇంజక్షన్ ఇవ్వడంతో కడుపు వికారంగా ఉందని చెప్పడంతో మరో ఇంజక్షన్ ఇచ్చారని దీంతో నోటి నుండి బురుజు వచ్చిందని తెలిపారు. పరిస్థితి విషమంగా ఉండడంతోజ్వరానికి సంబంధించిన పరీక్షలు చేయించుకొని రమ్మని చెప్పడంతో కోదాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చామని, వైద్యులు పరీక్షించిమోతాదులో ఇంజక్షన్ ఇవ్వడం వల్ల విద్యార్థిని తలనొప్పి,పిట్స్ వచ్చి వెంటనే మృతి చెందినట్లు తెలిపారని బంధువులు తెలిపారు.దీంతో బాలిక తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఈ విషయమై చిలుకూరు ఎస్సైను సంప్రదించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## యూరియా పక్కదారి పట్టలేదు

**ఇన్చార్జి ఏడిఏ సైదా నాయక్**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 15(నినాదం):** ఎమ్మెల్యే గన్‌మెన్ లారీ యూరియా లోడ్ ను పక్కదారి పట్టించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని, అవకతవలు జరగలేదని, యూరియాను రైతులకు ఇచ్చామని మిర్యాలగూడ ఇన్చార్జి ఏడిఏ సైదా నాయక్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 28వ తేదీన మాడుగుల పల్లి మండలం కుక్కడం గ్రామంలో ఉన్న నాగార్జున జిల్లా సహకార కేంద్రంలో లారీ లోడ్ యూరియా అలాట్ అయిందని, ఆ యూనియన్ ఆ సొసైటీ పరిధిలోని రైతులకు అందించామని తెలిపారు. మండలానికి కేటాయించిన యూరియా సక్రమంగానే రైతులకు అందించామన్నారు. మాడుగుల పల్లి మండలంలో 44 వేల ఎకరాల లో పంట సాగు చేసినట్లు, 9 సొసైటీలు ఉన్నాయని ఇప్పటికీ 69.93 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామన్నారు.ఇంకా 200 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని చెప్పారు.కుక్కడం లో ఉన్న డీలర్ యూరియా ఇవ్వడం లేదని ఫిర్యాదు అందడంతో అధికారులు తనిఖీ చేసి యూరియా అందరికీ అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్లో 18,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటి వరకు 11,023 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఈ సమావేశంలో ఏవోలు శివరాంకుమార్, కిషోర్ నాయక్, రుసేంద్రమని, సరిత ఉన్నారు.

## తప్పుడు వార్తలపై ఎస్పీకి బీఆర్ఎస్ ఫిర్యాదు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** తెలంగాణ స్క్రైబ్ తప్పుడు వార్తలపై వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు సోమవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై ఇందిరమ్మ ఇండ్ల కథనంతో తెలంగాణ స్క్రైబ్ తప్పుడు వార్తలు ప్రచురించిన నేపథ్యంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు బాగున్నాయి అంటూ తప్పుడు స్టేట్మెంట్, చిట్ చాట్ అంటూ నిరంజన్ రెడ్డి మీద సోషల్ మీడియా వేదిక గా న్యూస్ సర్క్యూలేషన్ చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలను మభ్యపెట్టి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో తగిన బడ్జెట్ మంజూరు చేయకుండా ఉన్న ఇండ్లను కూలగొట్టించి కట్టుకోవడానికి బిల్లులు ఇవ్వకుండా మోసం చేస్తున్నదని విమర్శించారు.కాంగ్రెస్ సర్కారు 20నెలల నుండి అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలయాపన చేస్తున్నదని వారు మండి పడ్డారు.ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో వనపర్తి బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు సునీల్ వాల్మీకి, బీఆర్ఎస్వి ప్రెసిడెంట్ హేమంత్ ముదిరాజ్, యువజన అధ్యక్షులు సూర్యవంశం గిరి, పట్టణ మైనారిటీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్, మండల యువజన అధ్యక్షులు చిట్యాల రాము, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలి

**అదనపు కలెక్టర్ యాదయ్య**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాల్సిన పెండింగ్ లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో పెండింగ్ లైబ్రరీ సెస్ చెల్లింపు అంశంపై సంబం ధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు సామాజిక ఆస్తులని, కాబట్టి వాటిని సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించాల్సిన పెండింగ్ లైబ్రరీ సెస్‌ను వెంటనే చెల్లించాలని అన్నారు.ప్రాపర్టీ దారులు కట్టే టాక్స్ లో 8 శాతం గ్రంథాలయాలకు వెళ్తుందని, అది సకాలంలో గ్రంథాలయాలకు చేరితేనే సరైన నిర్వహణ ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో గ్రంథాలయాలకు చెల్లించాల్సిన పెండింగ్ సెస్ బకాయిలను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశంపై నెలాఖరులో మరోసారి సమావేశం నిర్వహిస్తామని అప్పటిలోపు సంబంధిత అధికారులు తమ పరిధిలోని గ్రంథాలయాల సెస్ పెండింగ్ బకాయిలపై పూర్తి వివరాలతో రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 14 వ వార్డు బ్రహ్మంగారి వీధికి చెందిన అబ్దుల్ ఖాదర్ ఖాన్ ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.2 వ వార్డుకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు సుధాకర్ ఆచారి ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, గులాం ఖాదర్ ఖాన్, నాగన్న యాదవ్, ప్రేమనాథ్ రెడ్డి, నీల స్వామి, జోహెబ్ హుస్సేన్, హేమంత్, గిరి, చిట్యాల రాము, మంద రాము,అనుపాటి రాము,ఇమ్రాన్, ప్రేమ్,నరేంద్ర రెడ్డి, అలీమ్, చంద్రశేఖర్, ముని,చిల్కా సత్యం సాగర్, తోట శీను, తోట సాయి పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో కొత్త రైళ్లకు హాల్టింగ్

**ప్రయాణికుల్లో ఆనందం**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాగజ్నగర్ మినీ ఇండియాగా పేరుగాంచింది. ఈ పట్టణంలో ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రాంతాల వారు నివాసం ఉంటున్నారు. వ్యాపార, వాణిజ్య పరంగా తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర భారత రాష్ట్రాల ప్రాంతాల ప్రజలకు కేంద్రంగా ఉంటోంది. దీంతో ఇక్కడి రైల్వేస్టేషన్లో పలు రైళ్లకు నిలుపు దల ఇవ్వాలని ఎమ్మెల్యే హరీశ్ బాబు రైలుయాత్రి సేవా సమితి రైల్వేశాఖ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పలు కొత్త రైళ్ళు కాగజ్నగర్ రైల్వే స్టేషన్‌లో ఆగను న్నాయి.

**18 నుంచి వందేభారత్**

నాగ్పూర్-సికింద్రాబాద్ మధ్య నడిచే వందే భారత్ రైలు ఈ నెల 18వ తేదీ నుంచి కాగజ్న గర్ లో ఆగనుంది. ఎంపీ నగేష్, ఎమ్మెల్యే హరీశ్ బాబు, రైల్వే ఉన్నతాధికారులు హాజరై జెండా ఊపి రైలును ప్రారంభించనున్నట్టు రైల్వేశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కరోనా సమయంలో నిలిపివేసిన బెంగళూరు-దానాపూర్ (12295), దానాపూర్ బెంగళూరు(12296) మధ్య నడిచే సంఘమిత్ర ఎక్స్ప్రె స్ ను సైతం నిలుపుతున్నారు. గత శుక్రవారం అర్ధ రాత్రి సంఘమిత్ర ఎక్స్ ప్రెస్ కాగజ్నగర్లో ఆగగా... ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. గోరకపూర్-యశ్వంతపూర్(12591), యశ్వంత్ పూర్-గోరక్ పూర్(12592) మధ్య నడిచే గోరక్ పూర్ ఎక్స్ ప్రెస్ ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు జెండా ఊపి ప్రారంభించారు. బెంగళూరు-పాటలీపుత్ర(22352) మధ్య నడిచే పాటలీపుత్ర ఎక్స్ ప్రెస్ తో పాటు సామాన్య, మధ్యత రగతి ప్రజల కోసం సికింద్రాబాద్- ముజఫర్ నగర్ మధ్య మరో అమృత్ భారత్ రైలుకు సైతం త్వరలోనే హాల్టింగ్ ఇవ్వనున్నారు.

**రైల్వే జీఎం పర్యటన**

దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డీఆర్ఎం గోపాలకృష్ణ తోపాటు పలువురు ఉన్నతాధికారులు గత వారంలో రెండుసార్లు పర్యటించారు. వందే భారత్ రైలుతోపాటు పలు ఎక్స్ప్రెస్ లో నిలుపుదల, కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో కనీస సదుపాయాలు కరువయ్యాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వారి దృష్టికి తెచ్చారు. రైల్వే స్టేషన్ లో మూడు ప్లాట్ ఫామ్ లలో ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్టులు ఏర్పాటు చేయాలని, వీలైనంత త్వరలో రెండు మూడు ప్లాట్ఫాములలో షెడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తెచ్చారు. రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధికారులు సానుకూలంగా స్పందించారు. రూ.20 కోట్లతో రైల్వే స్టేషన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

**రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు**

స్టేషన్‌లోకి వచ్చేందుకు ముందు, వెనుక రెండు మార్గా లున్నాయి. కాపువాడ మీదుగా వెనుక వైపు నుంచి వచ్చే ప్రయాణికులు నేరుగా మూడో నెంబర్ ప్లాట్ ఫామ్ చేరుకుంటారు. ఇక్కడ టికెట్ కౌంటర్ లేక మొదటి ప్లాట్ ఫామ్ వరకు వెళ్లి కొనుగోలు చేసి తిరిగి రావాల్సిన పరిస్థితి ఉంది. మూడో ప్లాట్ ఫామ్ లో షెడ్లు, మరుగుదొడ్లు లేక ప్రయాణికులు నానా తంటాలు పడుతు న్నారు. రైలు కోసం ఎదురు చూసే సమ యంలో అక్కడక్కడ ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లు సరిపోకపోవడంతో.. ఎండ, వానల్లోనే నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. రైల్వే స్టేషన్ లో నీటి సమస్య సమస్యలున్నాయి. స్టేషన్‌లో నల్లాలు పేరుకు మాత్రమే ఉన్నాయి. కొన్ని నల్లాలు పని చేస్తుండగా, మూడో ప్లాట్ ఫామ్ లో ఉన్న నల్లాలు ఒకటి కూడా పనిచేయడంలేదు.

రెండు, మూడు ప్లాట్ ఫామ్‌లలో మరుగుదొడ్లు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. పార్కింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో స్టేషన్ బయట ప్రైవేట్ వ్యక్తులవద్ద పార్కింగ్ చేయాల్సి వస్తుందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత రైల్వే అధికారులు స్పందించి కాగజ్నగర్ రైల్వే స్టేషన్లో మౌలిక సదుపాయాలపై సృష్టి సాధించవలసిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు.


# ప్రజల అర్జీలపై అధికారులు జవాబుదారులుగా ఉండాలి

**అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**

**మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణిలో 113 దరఖాస్తులు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్15, (నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి 113 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు



సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్హర్‌లో కరెంట్ కష్టాలు..!

**పది నిమిషాలకు ఓసారి పవర్ కట్**

**అల్లాడుతున్న ప్రజలు, రైతులు**



**మల్హర్, సెప్టెంబర్ 15 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో వేలాపాల లేకుండా ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా విద్యుత్ కోతలతో మండల ప్రజలు అల్లాడుతున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు మల్లారం, కొయ్యూరు, పెద్దతూండ్ల, వల్లెంకుంట రుద్రారం, ఎడ్లపల్లి తదితర గ్రామాల్లో కరెంట్ ఎప్పుడు కరెంట్ పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు పగలు, రాత్రి తేడా లేకుండా నానా ఇబ్బందులు పడుతున్నారు. పొద్దంతా ఎండ వేడిమికి ఉక్కపోత వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, పలు వ్యాధుల బారిన పడిన రోగులు తట్టుకోలేక పోతుండగా సాయంత్రం వేళ కరెంట్ పది నిమిషాలకు ఓ సారి కోతలు విదిస్తుండగ వారానికి మూడు నాలుగు రోజులు అర్ధ రాత్రులు గంటల తరబడి కరెంట్ కట్ చేయడం తో వర్షాకాలం దోమల స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో విష జ్వరాలు విజృంభిస్తున్నయి. గతంలో ఎన్నడూ ఇంతగా విద్యుత్ కోతలు లేవని ప్రస్తుతం మండలంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో లేక ఉన్నతాధికారుల ఆదేశాలో ఏమో కానీ పది నిమిషాలు వ్యవధిలో నాలుగు సార్లు కట్ అవుతుందని తాడిచెర్ల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ ఏఈ విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యమే కారణం కావచ్చునని పలు వార్డుల్లోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంపై పరువురు ప్రజలు స్థానిక విద్యుత్ అధికారులను ఆడ గగా మరమ్మతులు చేస్తున్నామని తెలపడం గమనార్హం. ఇలా ముందస్తుగా సమాచారం ఇవ్వని కోతలతో జనం అల్లాడుతున్నారు. ఓ వైపు జిల్లా ఉన్నతాధికారులు వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుత్ అధికారులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి

## అదనపు కలెక్టర్ శ్రీజ

**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన శ్రీజ**



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం):** ఓపెన్ స్కూల్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు జరుగనున్న ఎస్.ఎస్.సి, ఇంటర్ పరీక్షల విజయ వంత నిర్వహణకు జిల్లా స్థాయిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్‌లో 287 మంది అభ్యర్థులకు ఓపెన్ ఎస్.ఎస్.సి. పరీక్షలు, రిక్కా బజార్ జి.హెచ్.ఎస్.లో 254 మంది అభ్యర్థులకు ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయని వివరించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, కనీస మౌలిక వసతులు కల్పించాలని, ప్రశ్నాపత్రాల రవాణాకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రాల వద్ద జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు సమయానికి చేరుకునేలా ప్రత్యేక బస్సులు నడపాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. కళావతి బాయి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు, ఓపెన్ స్కూల్ సొసైటీ అధికారి మంగపతి రావు, పోలీస్, మున్సిపల్, పోస్టల్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జనసేన నుండి కాంగ్రెస్‌లో చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



**ఖమ్మం, సెప్టెంబర్ 15(నినాదం):** ఖమ్మం పట్టణం 51వ డివిజన్ లో గత మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన సింగారపు చంద్రమౌళి, 48వ డివిజన్ సీనియర్ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు పంగూరి సామి లు సోమవారం కాంగ్రెస్ లో చేరారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. నేడు ముగ్గురు మంత్రుల ఆధ్వర్యంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. సింగారపు చంద్రమౌళి, పంగూరి స్వామిలు మాట్లాడుతూ.... పార్టీ విలువలకు కట్టుబడి ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని పార్టీ సిద్ధాంతాలను కొనసాగిస్తామని, ఖమ్మం పట్టణ నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షునిగా, సీనియర్ నాయీ బ్రాహ్మణ సంఘ నాయకునిగా రాజకీయపరంగా తమకు ఎంతో అనుభవం ఉందని ఆ అనుభవాన్ని అనుకూలంగా పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తూ, పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్,51వ డివిజన్ అధ్యక్షులు జంపాల రామకృష్ణ, మేడారపు హరినాథ్,రాచమల్ల నరసింహారావు,సింగారపు కృష్ణ,రాచమల్లు జానీ, మామిడాల కుమారస్వామి, జంపాల జంపన్న, దూదిపాళ్ళ శ్రీనివాస్, గొల్లపూడి ఉపేందర్, దాసు నాగరాజు,రాచమల్ల హనుమంతరావు,రామవరపు నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం) :** ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి రూ. 8000 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మడుతుందన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల యజమాన్యాలు జీతాలు ఇవ్వలేక, బిల్డింగ్ రెంటులు కట్టలేని పరిస్థితుల్లో కాలేజీల బంద్ కు పిలుపునిచ్చాయని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇంకోసారి విద్యాసంస్థల యజమాన్యాలను పిలిచి చర్చలు జరపాలని కోరారు. వెంటనే ఫీజు, రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని లేనిచో, రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్,జిల్లా ఉపాధ్యక్షుడు సుభోద్, నాయకులు రమేష్, దినేష్, అంజి, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వామిని దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు దంపతులు



**ఖమ్మం, సెప్టెంబర్ 15 (నినాదం):** బీఆర్ఎస్ పార్లమెంటరీపార్టీఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఎంపీ రవి చంద్ర-విజయలక్ష్మీ పుణ్యదంపతులు సోమవారం తెల్లవారుజామున కలియుగ ఇష్ట దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.వేద పండి తులు,ఆలయ అధికారులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులకు స్వాగతపలికి శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలతో పాటు గాయా కూతురు డాక్టర్ గంగుల గంగాభ వానీ, మనవళ్లు సవన్,సోహన్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్-సుమంత, వారి కూతురు, తదితరులు శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ గోత్రనామాలతో ప్రత్యేకపూజలు చేశారు.

**కేసీఆర్ నిండూ నూరేళ్ల ఆయురారోగ్యాలతో..**

ఎంపీ రవిచంద్ర తెలంగాణ రాష్ట్రం,ప్రజలు పాడి పంటలతో సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని, తొలిముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయు రారోగ్యాలతో నిండూ నూరేళ్లు ప్రజా జీవితంలో వర్ధిల్లాలని ఎంపీ రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.

# గ్రామ స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ బలోపేతం

**నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి**

**గ్రామ పరిపాలనా అధికారులకు పోస్టింగ్ ఆర్డర్‌లు అందజేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్15:(నినాదం):** నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్, నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు సోమవారం పోస్టింగ్ ఆర్డర్‌లను అంద జేశారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. జిల్లాలో 299 క్లస్టర్ లకు గాను 252 మంది అర్హులైన వారికి మెరిట్ ప్రకారం వారి స్వంత మండలం మినహాయించి, ఇతర ప్రదేశాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ పరిపాలన అధికారులుగా పోస్టింగులు ఇచ్చినట్లు తెలిపారు. భూసమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతిను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రజల భూసమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు, పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్ర స్థాయిలో గ్రామపాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాస రావు, నూతన గ్రామ పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని ఇంజనీర్లు ముందుకు సాగాలి

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని నిజాంబాద్ పాలిటెక్నిక్ కళాశాల లో పూర్వ విద్యార్థుల సంఘం, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరి గింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీ సాయి చైతన్య విచ్చేసి పూలమాలతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య నివాళులర్పించారు. విద్యా ర్థులను రిటైర్డ్ ఇంజనీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ చాలామంది ఇంజనీర్ ఈదేశంలో పనిచేశారు. కానీ మనం మోక్షగుండం విశ్వేశ్వ రయ్యను ఎందుకు జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నారు. వారు దేశానికి చేసినటువంటి సేవలు ఇంజనీరింగ్ విభాగంలో వినూ త్నమైన టువంటి సేవలు మనరాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ కి భారతదేశానికి చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం జరిగింది. వారి జన్మదిన జరుపుకుంటున్నాం. ప్రతి ఒక్క విద్యార్థి ఇది నీకు పునాది ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. మీరందరూ కూడా బాగా కష్టపడి చదివి మీకు మీ తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఎవరు కూడా డ్రగ్స్ మహమ్మారి నీ పారదొవ సంవత్సరం ముందు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించి హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉంది. డ్రగ్స్ ను మన నుంచి దూరం ఉంచుకోవడానికి యువత ముందుండాలి. ఇంజనీర్స్ ఈ దేశానికి నిర్మాతలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు పి.భారతి ప్రిన్సిపాల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యా ర్థుల సంఘం ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్ సహా అధ్యక్షుడు కే ఎల్ వి రమణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, వినోద్, మోహన్ కుమార్, బాలచందర్, బాబా శ్రీనివాస్, వై గణేష్, కళాశాల అధ్యాప కులు నాగరాజు,నరేష్ కళాశాల అధ్యాపకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్‌ను పెంచాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 (నినాదం):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వికలాంగులు, ఒంటరి మహిళల పెన్షన్ డబ్బులను తక్షణమే పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులతోపాటు ఒంటరి మహిళలకు పెన్షన్ డబ్బులను పెంచుతామని హామీలను ఇచ్చి నేటికి అమలు చేయకపోవడంతో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్వకుర్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాల యం లో తహశీల్దార్ ఇబ్రహీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో వికలాంగులకు 4వేల నుంచి 6వేలు,ఒంటరి మహిళలకు 2వేల నుంచి 4వేలకు పెంచుతామన్న పెన్షన్ హామీని మరిచిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులతో పాటు ఒంటరి మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కల్వకుర్తి మండల ఇంచార్జీ పర్సుపాకుల శేఖర్,నాయకులు విష్ణు మాదిగ,వికలాంగులు శ్రీధర్, పాండు,వెంకటయ్య,ఒంటరి మహిళలు యాదమ్మ గోపమ్మ సువర్ణ,సుశీల,శంకరమ్మ, వెంకటమ్మ,అనసూయ, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి సుంకిరెడ్డి ఆర్థిక సహకారం



**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా విగ్రహ ప్రతిష్టాపన పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. 41వ రోజు పూజా కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరంఆలయఅభివృద్ధికి గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు రెండవ విడతగా రూ.ఒక లక్ష చెక్ ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధి కూడా ప్రజలలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తుందన్నారు. గ్రామ దేవాలయాలు సాంప్రదాయాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు గత పర్యటనలో మొదటి విడతగా ఆలయానికి గ్రిల్స్ నిర్మాణానికి ఒక లక్షా ఇరవై వేల రూపాయలు సహకారంతో పాటు.నిర్మాణం పూర్తయి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన శుభ సందర్భంగా సోమవారం లక్ష రూపాయల చెక్కు అందజేశారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని చెప్పారు.గ్రామస్తులు, దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ.. శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారి దేవాలయ అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో ఇచ్చిన హామీ మేరకు రెండు విడతలుగా రూ. 2,20,000లు సహకారం అందించిన సుంకిరెడ్డి కుటుంబం ఎల్లపుడు శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామివారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎల్లవేళలా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో.. మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్యాంపూరి అల్లాజీ, లక్ష్మయ్య, మల్లయ్య, బాల్ చంద్రయ్య, మొగులయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, కాశయ్య, జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) సీనియర్ సభ్యులు మెరిగల పిచ్చయ్య మృతి

**. నివాళులర్పించిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై విక్రం**



**ఖమ్మం, సెప్టెంబర్ 15(నినాదం):** ఖానాపురం హవేలీ పరిధిలో గల రోటరీ నగర్ 9వ డివిజన్ సిపిఐ(ఎం)శాఖ సీనియర్ సభ్యులు మెరిగల పిచ్చయ్య(65) గత రాత్రి అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, డివిజన్ కార్యదర్శి వై విక్రం ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిచ్చయ్య గత 40 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ సభ్యునిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేశాడని, ఖానాపురం హవేలీ పంచాయతీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మున్సిపల్ కార్మికుడిగా కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు సంఘంలో కూడా చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ పిచ్చయ్య చింతకాని మండలం కోదుమూరులో పార్టీ కుటుంబంలో జన్మించి ఖమ్మం వచ్చినదగ్గర్నుంచి కూడా సిపిఎం పార్టీలోనే కొనసాగుతూ పార్టీ సభ్యుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడ్డాడని అన్నారు. పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకితీరనిలోటు అని అన్నారు. ఖానా పురం హవేలీ పంచాయతీగా ఉన్నప్పుడు రోటరీ నగర్ లో సిపిఎం పార్టీ పలుమార్లు ఎంపీటీసీగాను వార్డు మెంబర్లు గాను అనేకమంది గెలుపులో పిచ్చయ్య కీలకపాత్ర పోషించాడు అని అన్నారు. పిచ్చయ్యకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు కృష్ణ గూడా మున్సిపాలిటీ వర్కర్ గా పనిచేస్తున్నాడు. అంతకుముందుపిచ్చయ్య మృతదేహంపై సిపిఐ(ఎం)పార్టీ పతాకాన్ని, సిఐటీయు పతాకాన్ని సిపిఐ(ఎం)మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య కప్పి నివాళులర్పించారు. పిచ్చయ్యకు నివాళులర్పించిన వారిలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగయ్య, కుర్రి వెంకటే

# పింఛన్లు ఇంకెప్పుడు పెంచుతారు

**ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ గుట విజయ్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం)** కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన చేయూత పింఛన్ హామీని 22 నెలలు గడుస్తున్న ఇంకెప్పుడు పెంచుతారని ఎంఎస్పి నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ గూట విజయ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనితహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం చేయూత ఫెన్షన్‌దారుల హక్కులపోరాట సమితి ఆధ్వర్యంలోముట్టడించారు.ఎంఎస్పీజిల్లాకన్వీనర్,గూట విజయ్, ఎమ్మార్పియస్ జిల్లా కన్వీనర్ సౌట కాశీంలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ దారులకు రూ. 2000 నుండి రూ.4000,లు వికలాంగులకు రూ. 4000ల నుండి 6000 వేల రూపాయల వరకు ఫెన్షన్ పెంచుతామని ఇచ్చిన ఎన్నికల హామీని ఇవ్వకుండా మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా 22 నెలలు పూర్తి కావస్తున్న నేటికీ ఆసరా పెన్షన్ పెంచకపోవడం సిగ్గు చేటన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో రెండు నెలల నుండి రాష్ట్రంలో ఫెన్షన్ ల పెంపుకోసం పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఫెన్షన్లు పెంచాలని లేనిపక్షంలో వెంటనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల నాయకులు నాగన్న, విహెచ్పీఎస్ నాయకులు చేయూత పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ఎనలేని కృషి

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**

**ఘనంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం.**



**ఖమ్మం, సెప్టెంబర్15(నినాదం):** మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. లిజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారులి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ....మహిళలకు న్యాయం జరగాలి అంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. మహిళల్ని రాజకీయంగా చైతన్యవంతం చేయాలని ఉద్దేశంతో నాటి కాంగ్రెస్ నాయకత్వం 1952 లోనే కాంగ్రెస్ పార్టీకి మహిళా సెల్ ను ఏర్పాటు చేసిందని అన్నారు.1983 లో ముంబయి ఏఐసీసీ సమావేశంలో దీనికి పూర్తిస్థాయి స్వతంత్ర సమస్త హెూగా ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగిందని అన్నారు. అదే నేడు మహిళా కాంగ్రెస్ సంఘంగా ఏర్పాటు జరిగిందని తెలియజేశారు. ద్వారా మహిళలకు రాజకీయంగా ఎన్నో అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు. మహిళా సెల్ గా ఏర్పడిన మహిళా కాంగ్రెస్ 1984లో ముంబైలో బెంగుళూరు లో జరిగిన జాతీయ మహాసభలో ఒక ఫ్రాంటల్ ఆర్గనైజేషన్‌గా ఏర్పడి దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా,మండల స్థాయిలో విస్తరించిందని తెలిపారు. అందుకే సెప్టెంబర్ 15న మహిళ కాంగ్రెస్ ఫౌండేషన్ డేగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంతో మహిళా కాంగ్రెస్ ఏర్పడి 41 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వీరితో పాటు పిసిసి సభ్యులు, జిల్లా ఓబిసిసెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దేవత్ దివ్య, రమా,దామా స్వరూప, బిక్కసాని స్వరూప, ఏలూరి రజని,ఊరుకొండ చంద్రిక,బలుసు లక్ష్మి, నీలవేణి,భవానీ,నసీమా, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య

**పంచాయతీరాజ్ శాఖ కల్వకుర్తి డిఈ బస్వలింగం**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 (నినాదం) :** తాగు సాగు నీటి ప్రాజెక్టులతో పాటు నవభారత నిర్మాణానికి సేవలు అందించిన ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పంచాయతీరాజ్ శాఖ కల్వకుర్తి డిఈ బస్వలింగం అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో డిఈ బస్వ లింగం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశానికి అత్యంత గర్వకారణమైన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 15న జాతీయ ఇంజనీర్ల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రపంచం ప్రఖ్యాతి గాంచిన ఇంజనీయర్ అని అన్నారు.రహదారులు, భవనాలు,వంతెనలు,నీటి ప్రాజెక్టులు వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి కృషి వల్లనే గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈలు షబ్బీర్, మహేందర్,దివ్యరాణి, సురేందర్ రెడ్డి,జేటిఓ సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**నాణ్యతతో సకాలంలో గృహాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం**

**లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 15, ( నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు సోమవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులనుసమీక్షించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు పాండు నిర్మిస్తున్న ఇంటి వద్ద పనుల పురోగతిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటూమొత్తం ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి, ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, వాటి పురోగతి ఏదశలో ఉంది అనే వివరాలను సేకరించారు. ఇప్పటి వరకు జరిగిన పనుల మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసిందని, లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆలస్యం చేయకుండా సమయానికి ఇండ్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు ప్రతి దశలో పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని అధికారులను ఆదేశించారు. దీనివల్ల లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నుండి అవసరమైన నిధులు దశలవారీగా విడుదలవుతాయని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతి వారిగా ఆన్లైన్లో నమోదు చేసి, లబ్ధిదారులకు నిర్మాణ పనుల స్థాయిల వారిగా ప్రభుత్వం నుండి డబ్బులు విడుదలయ్యేలా చూడాలనిఅధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మాణ పనులకు అయినా ఖర్చు వివరాలను ఇంటియజమానిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. గ్రామంలో ప్రతి లబ్ధిదారుడు నాణ్యతతో గృహాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వ సహకారం అందుతుందని, అధికా రులు తరచూ పరిశీలనలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలంటూ కలెక్టర్ ఆదేశించారు.

# పాలకవర్గాలను పొడిగించుటకు అధికారుల కుట్ర

## ఎమ్మెల్సీ తాత, మాజీ ఎమ్మెల్యే సండ్ర



**ఖమ్మం, సెప్టెంబర్ 15(నినాదం):** ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మేరకు పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలోని ప్రాథమిక సహకార సంఘాల సొసైటీల పాలకవర్గాలను పొడిగించే విషయంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరు అక్షయపనీయమని,గతసాంప్రదాయానికి విరుద్ధంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోమని, ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలుధ్వజమెత్తారు. సోమవారం ఖమ్మంలోని బీసీఓ కార్యాలయంలో డీసీఓని కలిసి సంబంధిత విషయాలపై వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సొసైటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు వాటిని పొడిగిస్తూ జీవో జారీ చేసిందని,ఆజీవో ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించాల్సి ఉందన్నారు. అయినప్పటికీ ఆయా నియోజకవర్గాల కు చెందిన కాంగ్రెస్ నాయకులు దురుద్దేశపూర్వకంగానే పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాలలో సుమారు కొన్ని సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. ఖమ్మం, వైరా, మధిర నియోజకవ ర్గాలలో ఏ విధంగానైతే సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించారు సత్తుపల్లి పాలేరు నియోజకవర్గం కూడా ఉన్న సొసైటీల పాలకవర్గాలను పొడిగించాలని వారి డిమాండ్ చేశారు. సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం ఇస్తున్న ఖమ్మం నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కు చెందిన మధిర నియోజకవర్గంలో సొసైటీలను పొడిగించి పొడిగించడం జరిగిందని కానీ పాలేరు సత్తుపల్లి నియోజకవర్గాలలో సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించడంలో ఎందుకు రాజకీయం చేస్తున్నారని ప్రశ్నించారు ఆయా నియోజకవర్గాలలోఎటువంటి రాజకీయ లేకుండా బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్లు ఉన్న కారణంగానే వాటి పదవి కాలాన్ని పొడిగించడం లేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించిన సందర్భాలు అనేకం ఉన్నాయని, అయినప్పటికీ వాటిలో ఎలాంటి వివక్షత చూపలేదు అన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీకిచెందిన స్థానిక నాయకులు, మంత్రుల ఒత్తిడితో అధికారులు కావాలనే దురుద్దేశంతో గత సాంప్రదాయానికి భిన్నంగా వివక్షత చూపుతున్నారని ఇలాంటి పద్ధతి కొనసాగటం సరైనది కాదన్నారు. సొసైటీల పదవీ కాలాన్ని రద్దు చేయాలనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఒకే నిర్ణయం తీసుకోవాలి తప్ప నియోజకవర్గానికి ఒక తీరుగా వ్యవహరించవ ద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమనుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా సొసైటీలు అన్నింటిని రద్దుచేసి ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థల పదవీకాలం అయిపోయి అనేక నెలలు గడుస్తున్న వాటిని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని పేర్కొన్నారు అధికారుల తీరు మారకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లా సహకార అధికారిని కలిసిన వారిలో డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం, అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న, పెనుబల్లి మండలం అధ్యక్షులు కనగాల వెంకటరావు, తల్లాడ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డి, కల్లూరు మండలం అధ్యక్షులు పాలెపు రామారావు, పలు సొసైటీల చైర్మన్లు, సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బాలికా విద్యకు
# ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిందే

**జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా**



**తిరుపతి,సెప్టెంబర్15(నినాదం):** మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడా లన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు. మహిళలను సామా జిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ-, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్య సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కమిటీ-లు ప్రణాళికలు రూపొందించాలి. దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ- నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రావిరీణ స్థాయి నుంచే మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీ-లు ఏర్పాటు- చేయాలి. గ్రావిరీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేం' అని ఓం బిర్లా అన్నారు.

# యూరియా వాడకం తగ్గించండి

**క్యాన్సర్‌కు అదే ప్రధాన కారణం**

**యూరియా తగ్గిస్తే 800 నగదు ప్రోత్సాహకం**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ప్రకటన**



**అమరావతి,సెప్టెంబర్15(నినాదం):** ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడిరచారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజకవర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా NELLORE - PADMAVATHI CENTRE బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 16.12.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground Floor, D.No.25/3/1476,
Ward No.25-III, Gowtham Nagar,
Lakeview Colony, Opp: Union Bank,
Podalakur Road, Padmavathi Centre, Nellore,
Nellore District, Andhra Pradesh State,
Pin – 524004.
Phone No - 08612322159,
09188903381, 0813891208.
Email id : mgpad3237@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


# వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు

**సాంకేతికతను ప్రజలకు చేరువచేశాం**

**ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తేనే ఫలితాలు**


**సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం**

**కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి,సెప్టెంబర్15(నినాదం):** వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ ద్వారా ప్రజలకు పౌరసేవలు చేరువ చేశామని అమన్నారు. సోమవారం సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు. పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయని చెప్పుకొచ్చారు. ఇంకా బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయకపోతే ఫలితాలు రావని పేర్కొన్నారు. సాంకేతికత పెరిగిన దృష్ట్యా స్మార్ట్ వర్క్ చేయాల్సిందేనని ఆదేశించారు. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవలను ఉపయోగించుకోవాలని మార్గనిర్దేశర చేశారు. విజన్ రూపొందించి దానికి నిధులు కేటాయించక పోతే ఇబ్బందులు వస్తాయని చెప్పుకొచ్చారు. సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పామని.. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశామని ఉద్ఘాటించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంలో భాగంగా 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికసాయం చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏడుగురు పిల్లలు ఉన్న తల్లికి కూడా ఈ పథకాన్ని వర్తింప చేశాం. ఆ కుటుంబాల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ?విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు... కానీ స్త్రీశక్తి పథకం సఫలమైందని బాబు అన్నారు. 50 శాతం మహిళలను వంటింటికే పరిమితం చేస్తే వారి శక్తియుక్తులు వృథా అవుతున్నాయి. పనిచేయగల వారిని సమర్థంగా వినియోగించుకుంటే జీఎస్డీపీ పెరుగుతుంది. ఉచిత బస్సు ప్రయాణం - స్త్రీశక్తి పథకం ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పు తెస్తుందన్నారు. ఈ పథకం అమలు తర్వాత 90 శాతం మేర ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. దీపం - 2 పథకం ద్వారా.. ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి విడతలో రూ.7 వేలు ఇచ్చాం. మూడు విడతల్లో రూ.20 వేలు ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లకు కూడా రూ.15 వేలను అక్టోబరు 1 తేదీన ఇస్తాం. పీపీపీ విధానంలో పోర్టులు, ఇన్‌ఫ్రా పెరిగింది. ఆర్థిక అసమానతలు పెరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదీ. సమాజంలోని అన్ని ప్రాంతాల్లోనూ అవకాశాలు రావాలి... ప్రతిఫలాలు అందాలి. గతంలో రాయలసీమ అత్యంత గడ్డు పరిస్థితిని ఎదుర్కొనే ప్రాంతం.. ఇప్పుడు కోనసీమతో సమానంగా ఉంది. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారతీయుడైతే.. అందులో ఏపీవాళ్లే ఎక్కువ ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. రాయలసీమలో డ్రిప్ ఇరిగేషన్ లాంటి విధానాలతో సమర్థనీటి నిర్వహణ ద్వారా మంచి ఫలితాలు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమతో డెల్టాలో వాడే కృష్ణానీటిని పొదుపు చేసి శ్రీశైలం ద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగాం. ప్రస్తుతం హంద్రీనీవా ప్రధాన కాలువను వంద రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కృష్ణా నీళ్లు తీసుకెళ్లాం. గోదావరిలో వేలాది టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లు నింపాం. వాణిజ్య పంటల విషయంలోనూ సరైన సమయానికి నిర్ణయాలు తీసుకుని లాభం వచ్చేలా చేయాలి. కలెక్టర్లు బ్యూరోక్రాటిక్‌గా కాకుండా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుని పాలసీలు అమలు చేయాలన్నారు. ఐదేళ్లలో 25 కలెక్టర్ల కాన్ఫరెన్సులు, 125 కేబినెట్ సమావేశాలు, ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహిస్తాం. ప్రభుత్వం అందించే సేవలన్నిటిలోనూ సంతృప్త స్థాయే కొలమానం అవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, సిఎస్ విజయానంద్, మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

### మరో మూడు రోజులు
# భారీ వర్షాలు



**వాతావరణశాఖ హెచ్చరిక**

**హైదరాబాద్, ఏపి సెప్టెంబరు15 (నినాదం):** తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

# సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే ముఖ్యం

**వారితో కుటుంబమే కాదు..సమాజపురోగతీ సాధ్యం**

**మహిళా సాధికారిత సదస్సులో గవర్నర్ నజీర్**



**తిరుపతి,సెప్టెంబర్15(నినాదం):** మహిళా సాధికారత కేవలం మహిళలనే కాదు.. సమాజాన్నీ వృద్ధి పథంలో నడిపిస్తుందని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వారికి గౌరవం లేని చోట ఎన్ని గొప్ప కార్యక్రమాలు చేసినా ఫలితం లేదని పేర్కొన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సు రెండోరోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సతీ సహగమనం, బాల్య వివాహాలు పురాణాల్లో కనిపించవని చెప్పారు. మన వేదాలు, ఉపనిషత్తులు మహిళలను గౌరవించాలని చెబుతున్నాయన్నారు. కుటుంబ సంతోషం ఆ ఇంట్లో మహిళల ఆనందంపై ఆధారపడి ఉంటుంది. ఇదే రాష్ట్రానికి, దేశానికి వర్తిస్తుంది. మొల్ల రామాయణం రాసిన కవయిత్రి మొల్లకు తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం ఉంది. కేవలం ఆస్తుల్లో భాగస్వామ్యం లేకపోవడం వల్ల మహిళలు చాలా సార్లు తండ్రి, సోదరుడు, భర్తపై ఆధారపడతారు. పురుషాధిక్యత సమాజంలో వారికి రెండో స్థానం ఇచ్చారు. కానీ సమాజ నిర్మాణానికి మహిళలే సరైన ఆర్కిటెక్ట్‌లుఅ అని అన్నారు. భారత రాజ్యాంగం అందరినీ సమానంగా గుర్తిస్తుంది. లింగ సమానత్వానికి రాజ్యాంగంలో ప్రాధాన్యత ఉంది. మహిళలు ఎన్నో సవాళ్లను దాటి రాజకీయ, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో వారి హక్కులను కాపాడేలా తీర్పులు ఇచ్చింది. ఆయా తీర్పులు హక్కులను కాపాడటంలోనే కాదు, సమాజ నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించాయి. ఛత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 14 శాతం మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. రువాండాలో 30 శాతం పార్లమెంటరీ సీట్లు- కేటాయిస్తూ చట్టం చేసిన కొద్ది కాలానికే అక్కడ వృద్ధి పెరిగింది. భారత రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువ. విద్య ద్వారానే వారికి సాధికారత సాధ్యం అవుతుందని గవర్నర్ అన్నారు.


# అభివృద్ధి, సంక్షేమం వైపుగా కృషి

**ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని**

**కలెక్టర్లు స్మార్ట్ వర్క్ అలవాటు చేసుకోవాలి**

**స్వర్ణాంధ్రప్రదేశ్-2047 లక్ష్యం కోసం పనిచేయాలి**

**కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు**



**అమరావతి,సెప్టెంబర్15(నినాదం):** ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబె ట్టుకుంటామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు. జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలనీ సూచించారు. ఎకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం అన్నారు. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు. టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్-2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం వృద్ధిరేటు- 10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ. 29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదని చంద్రబాబు అన్నారు.

### ముందుండి
# నడిపిస్తున్న మహిళలు




**అభివృద్ధిలో వారిదే అగ్రభాగం**

**మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి**

**తిరుపతి,సెప్టెంబర్15(నినాదం):** మహిళలు అభివృద్ధిని ముందుండి నడిపిస్తున్నారని భాజపా ఎంపీ, పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ- ఛైర్‌పర్సన్ పురందేశ్వరి అన్నారు. ప్రతిరంగంలోనూ వారు నిర్ణయాత్మక పాత్రపోషిస్తున్నారని అన్నారు. వారు ఏరంగంలోనైనా రాణించగలరని నిరూపిస్తున్నారని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. మారుతున్న సమాజానికి ఈ సమావేశం ఓ నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు సమన్యాయం, గౌరవ జీవితం ఇచ్చేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. వికసిత్ భారత్-2047 సాధనలో మహిళలు ముందుండి నడిపించాలి. విద్య, వైద్యం, పరిపాలన, వ్యాపార రంగాల్లో రాణించాలి. వృద్ధిలో భాగం కావడం కాదు.. ముందుండి నడిపించాలి. ఆశా కార్యకర్తల నుంచి ఐఏఎస్ వరకు మహిళల సంఖ్య పెరుగుతూ ఉంది. వర్క్ ఫోర్స్‌లో వారి సంఖ్య వృద్ధి చెందుతోంది. వారిని వ్యాపార రంగంలో ప్రోత్సహించేందుకు 70 కేంద్ర, 400 రాష్ట్ర పథకాలు ఉన్నాయి. ప్రస్తుత భారత్ ఆర్థిక వృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వారి వృద్ధికి ఉపయోగపడేలా మనందరం కృషి చేయాలి. ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ రాష్ట్రాల్లో అమలు చేయాలి. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆయా అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి బాలిక గొప్ప కలలు కనేలా, ప్రతి మహిళా వర్క్‌ఫోర్స్‌లో రాణించేలా కలిసి పనిచేద్దామని పురందేశ్వరి అన్నారు.

### తిరుమల శ్రీవారిని
# దర్శించుకున్న మారిషస్ ప్రధాని



**తిరుమల,సెప్టెంబరు15 (నినాదం):** భారత్ పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తొలుత తిరుమల చేరుకున్న ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద తితిదే అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన సతీమణితో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీనివాసుడిని దర్శించుకున్నారు. మారిషస్ ప్రధాని వెంట మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. సెప్టెంబర్ 9న భారత్ పర్యటనకు విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర.. సెప్టెంబర్ 11న ప్రధాని నరేంద్ర మోదీతో వారణాసిలో భేటీ- అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భారత సంతతి ప్రజలు అధికంగా ఉండే మారిషస్‌కు మన దేశం రూ.5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు- తీర ప్రాంత భద్రత వంటి 7 కీలక ఒప్పందాలను ఆ దేశంతో కుదుర్చుకుంది. భారత్‌లో నవీన్ చంద్ర పర్యటన ఈ నెల 16తో ముగియనుంది.

# శ్రీవారి సేవలో మహిళా ప్రముఖులు


**తిరుమల,సెప్టెంబర్15(నినాదం):** తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఎమ్మెల్యేలు మాధవి రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎంపీ డీకే అరుణ, ఎంపీ రవిచంద్ర, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా.. స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. శ్రీవారిని దర్శించున్న వారిలో టీమ్‌ఇండియా క్రికెటర్ రవీంద్ర జడేజా సతీమణి, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా ఉన్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు- చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. వీరంతా తిరుపతిలో జరుగుతున్న మహిళా సాధికార సదస్సులో పాల్గొనేందుకు వచ్చారు.

### కర్నూలు జిల్లాలో దారుణం
## కాంపౌండ్ వాల్ కూలి విద్యార్థి దుర్మరణం

**కర్నూలు,సెప్టెంబరు15 (నినాదం):** కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు- పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు- ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు- స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

## మరికొందరు ఐఎఎస్,ఐపిఎస్‌ల బదిలీ

**రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి**



**అమరావతి, సెప్టెంబరు15 (నినాదం):** ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టు-బడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎ-క్సై-÷-సజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు- డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఎ-క్సై-÷-సజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.




# పాలకులు అధికార దాహం వీడాలి !

సంపాదకీయం

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండిరచిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడిరది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సీబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగు పడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ కేసులన్నీ రాజకీయాల కు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తీరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్వ్ని యోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెంచులు -వారి జీవన విధానం



చెంచులు వీరు ప్రత్యేకమైన తెగకు చెందినవారు. చెంచులు ప్రధానంగా "హానిక గురికా గల గిరిజన తెగ" వీరి ఆవాసాలను పెంటలు అంటారు. వీరు మాట్లాడే భాష తెలుగు ఆహార సంగ్రహకులు వేటగాళ్లుగా జీవనం సాగిస్తున్నారు. వీరు దీర్ఘ కాలంగా అడవిలోనే నివసిస్తున్నారు. వీరి జీవితంలో ఎదురయ్యే అపాయాలకు వెరవకుండా దశాబ్దాలుగా అడవుల నుండి బయటకు తరలి వెళ్లడానికి ఇష్టపడరు. వీరి జీవన విధానం గురించి 1940 లలో చెంచుగూడెంలో నివసించిన ప్రముఖ ఆస్ట్రేలియా మానవ శాస్త్రవేత్త క్రిస్టోఫర్ రచించిన "ద చెంచస్ జంగల్ పోల్" 'కాఫీ దక్కన్' అనే గ్రంథాల ద్వారా తెలుసుకోవచ్చు. చెంచులు తమని తాము నల్లమల అటవీ పుత్రులుగా సగర్వంగా చెప్పుకుంటారు. విల్లులు బాణాలతో వేటాడమే గాక అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంఘాలకు విక్రయిస్తారు. దుంపలు, నూనె గింజలు తదితర వస్తువులను విక్రయిస్తారు. సూర్యోదయానికి ముందే చెంచులు పురుషులు మహిళలు తమ పిల్లలతో పాటు తూర్పు కనుమల లోని నల్లమల అడవులలోకి వెళ్లి ఆకులు దుంపలు వేర్లు తేనే జిగురులను అన్వేషస్తూ సుదీర్ఘ ప్రయాణాన్ని సాగిస్తారు. అడవిలోకి వెళ్లడానికి ముందు ఆకులతో కూడిన కూరలు మరియు ఆ ప్రదేశంలో పుష్కలంగా లభించే సీతాఫలం గార్డెన్యా వంటి దినుసులను ఆహారంగా తీసుకుంటారు. స్వీయ రక్షణ కోసం గొడ్డలి, విల్లు బాణాలతో సాయిదులై వారి పెంపుడు కుక్కలతో కలిసి వారి జీవనశైలికి సంబంధించిన రకరకాల చిన్న అటవీ ఉత్పత్తులు శోధనతో ఒక కఠినమైన మార్గాన్ని ఎన్నుకుంటారు. మార్గమధ్యంలో పెద్ద పేరా మరియు జున్ను వంటి వివిధ వనరుల నుంచి సేకరించే ముందు వారు " అనే వనదేవతలను ప్రార్థిస్తారు. తుమ్మ చెక్క ఇప్పపువ్వు బెల్లం లో కలిపి స్వయంగా తయారు చేసుకున్న మధ్యాన్ని సేవిస్తారు. చెంచులలో ఎక్కువ భాగము పంటలను సాగు చేయడం లేదు. అయినప్పటికీ పరిస్థితులు అనుకూలమైనప్పుడు ప్రతి కుటుంబం ఒక ఎకరం లేదా అర ఎకరంలో సాగు చేస్తారు. జొన్న మరియు మొక్కజొన్న వారి సాంప్రదాయక పంటలు. పూర్వతరాలు కర్రలతో గుంటలు తవ్వి వాటిలో విత్తనాలను నాటేవారు. ప్రస్తుతం నాగళ్లను ఉపయోగించి ఇద్దరు వ్యక్తులు విత్తనాలు నాడుతున్నారు. ఒకరు నాగలి పట్టుకోడానికి మరియొకరు దానిని లాగుటకు వీరులో చాలామంది వద్ద ఇప్పటికీ ఎద్దులు లేవు. వీరు ధాన్యాన్ని విక్రయించరు. తెగలోపల మరియు బంధువుల మధ్య ధాన్య మార్పిడి ఉంటుంది. వ్యాపార ఉద్దేశంతో కాకుండా స్నేహాలను మాత్రమే వీరు పాటిస్తారు. సహకార వ్యవసాయం లేదా వేతన కూలీలను తమ బత్తాన్ని కంకుల రూపంలో చెల్లిస్తారు. ధాన్యాలే కాకుండా అవసరమైన ప్రోటీన్లు అందించే చిన్న కీటకాలు కూడా వీరి ఆహారంలో భాగమే. ఉచ్చు మరియు బోనులు ధరించే పద్ధతులు మాటు అంటే వేటాడడం క్వైల్ లేదా బురకపిట్ట ఫ్యాక్టరీ లేదా అడవి కోడిని బంధించడానికి వివిధ రకాలైన ఉచ్చులను ఉపయోగిస్తారు. చెంచులు అడవులలో వారి ఆహారాన్ని కనుగొని అనేక మార్గాలు ఇవి కొన్ని మాత్రమే, వీటితోపాటు మహిళలు దుంపలు, కంకులు వారు సేకరించిన పండ్లను సహజ పద్ధతిలో మాగ బెడతారు. గర్భిణీ స్త్రీలు చింతపండును వాటి బూడిదతో కలిపి తింటారు. వీరి ఆహారంలో చాలా రకాలు కనిపించినప్పటికీ వారికి ఆహారం రోజువారి పోరాటం చెంచులకి నల్లమల తో గల సహా జీవన అనుబంధాన్ని ఆంగ్లేయులు ముందే గుర్తించి వారికి ఈ అటవీ ప్రాంతంలో నివసించే హక్కులను కల్పించడమే కాకుండా జీవనాధార వ్యవసాయం పశు పెంపకానికి అనుమతి ఇచ్చారు. చెంచులు నల్లమల అడవిని తమ ఇల్లుగా భావిస్తారు. నల్లమల అడవిని అతిపెద్ద పులుల సంరక్షణ కేంద్రంగా బలపరిచే ప్రయత్నంలో జాతీయ పులుల సంరక్షణ అథారిటీ గిరిజన హక్కులను కొల్లగొట్టారు. ఇటీవల ఎన్ టి సి ఏ ఉత్తరువు వారిని మరియొక అనిచ్చితి స్థితికి నెట్టువేసింది. దట్టమైన నల్లమల అడవిలో భారతదేశము యొక్క అతి పెద్ద పులి రిజర్వ్ 3728 నాగార్జునసాగర్, శ్రీశైలం పోలీస్ ఎన్ ఎస్ టి ఆర్ ఏర్పాటు కావడం వల్ల కే తేయాకు ఆహార సేకరణ మరియు వేట వంటివి నిత్య సమస్యగా మారాయి. మా స్వంత ఆవాసంలో పులుల వల్ల కాకుండా ప్రభుత్వ విధానాల వల్ల మేము భయపడుతున్నాం అని, సహజ ఆవాసంగా కట్టుబడి ఉన్న కొన్ని వందల గిరిజన కుటుంబాలలో ఒక కుటుంబానికి చెందిన భూములను కోల్పోతున్నామని వాపోతున్నారు. అందరూ పులుల గురించి మాట్లాడతారు కానీ మా గురించి మాట్లాడే వారే లేరు అని చెంచులు పరితపిస్తున్నారు. ఎప్పుడైతే మారుతున్న ప్రభుత్వాలు గిరిజనులకు వ్యవసాయ భూములను సమకూర్చి అడవికి వీడ్కోలు పలకమని ఆదేశించడంతో వారు పెద్ద సంఖ్యలో మరణించారు. దేశదిమ్మరి సంచారి అయిన వారికి బాహ్య ప్రపంచంలో ఒక పీడకలుగా ఉంది. పునరావాసా విధానం కొత్త లేదా ప్రత్యామ్నాయ జీవనోపాధి వనరులను నిర్దిష్టంగా ప్రతిపాదించలేదు. వారి ప్రాదేశిక ప్రాంతాల నుంచి లేదా అటవీ ప్రాంతం నుంచి మైదానాలకు తరలించినపుడు మెరుగైన జీవన జీవితాలను కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వాలు కథనాలు చాలా అరుదుగా మాత్రమే సుఖాంతం అవుతున్నాయి. చెంచులు ప్రతిరోజు 10 నుండి 20 కిలోమీటర్ల ప్రయాణించి అటవీ ఉత్పత్తుల సేకరణ ద్వారా జీవనం కొనసాగించే స్థితిలో చెంచులు ఇకలేరు. వేటని నిషేధించడంతో వారు అడవిలో సంచరించేటప్పుడు స్వీయ రక్షణకు మాత్రమే విల్లు బాణాలను కలిగి ఉన్నారు. అటవీ శాఖ మరియు వన్యప్రాణి సంరక్షణ అవధులు పులులకు ప్రత్యేకమైన లక్షల ప్రాంతం అవసరమని అయితే గిరిజన హక్కులు హక్కుల మద్దతుదారులు మాత్రం చెంచులను కూడా పులి రక్షిత ప్రాంతంలోనే ఆవాసాలు ఏర్పాటు చేయాలని వారి యొక్క వాదన. స్థానిక తెగలు (సోలిగా) అక్కడే నివసించే హక్కును పొందిన భారతదేశంలోని మొట్టమొదటి పులి రిజర్వ్ అయిన కర్ణాటకలోని బిఆర్టి వన్యప్రాణుల అభయారణ్యాలలో పులుల సంఖ్య 2010 మరియు 2014 మధ్య 35 నుండి 68 రెట్టింపు అయినా ఇది జాతీయ పులి జనాభా పెరుగు సర్వైవల్ ఇంటర్నేషనల్ గిరిజన ప్రజల హక్కుల కోసం జరిగిన ప్రపంచ ఉద్యమం డిసెంబర్ 2017 వలస రాజ పాలనలో తయారు చేయబడిన విచారణ నివేదికను బట్టి చెంచులు వారి యొక్క జీవన పరిస్థితులు అడవుల పై వారు ఆధారపడడం గురించి ఆంగ్లేయులు మంచి అవగాహన కలిగి ఉన్నట్టు తెలుస్తుంది. చెంచులను అడవుల నుండి దూరం చేస్తే వారు ఎలా నిర్మూలించబడుతున్నారో అలాగే పులులు ఇతర అడవి జంతువులు మరియు అడవిని రక్షించడానికి ఎలాంటి సహజ కాపలాదారు ఉండదు అని పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రభుత్వాలు మెరుగైన సంచుల జీవన విధానం కొరకు వారికి సరియైన వసతులు కల్పించి చెంచుల జనాభా అభివృద్ధికి తోడ్పడుతూ అరుదైన ఈ జాతిని రక్షించవలసిన అవసరం ఎంతైనా ప్రభుత్వానికి ఉందని మేధావుల ఉవాచ.



-పందిరి శ్రీనివాసులు.
ఎంఏ (జాగ్రఫీ)
(ఉస్మానియా యూనివర్సిటీ).

# బాలికల పౌష్టికాహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ఆరోగ్యమే మహా భాగ్యం

కస్తూర్బా విద్యాలయాల్లో(కేజీబీవీ) చదివే బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కస్తూర్బా విద్యాలయాలను దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహిస్తున్నవి వీటి నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. అయితే ఇటీవల కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో బాలికలు పౌష్టికాహారలోపంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. దీంతో ప్రభుత్వం బాలికలకు చదువుతో పాటు మంచి పోషకాహారం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురుకుల విద్యాలయాల్లో మాదిరిగానే కేజీబీవీల్లో కూడా మెస్ చార్జీలను పెంచి విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు చేసింది.

గతంలో కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే ఒక్కో విద్యార్థికి మెస్ చార్జీల కింద 1,225 రూపాయలు అందించగా, ఇప్పుడు దీన్ని 1,740రూపాయలకు పెంచారు. అంటే గతంలో కంటే 515 రూపాయలు మెస్ చార్జీలు పెంచారు. పాఠశాలలు ప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమల్లోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం కేజీబీవీ బాలికలు ఈ ఏడాది నుంచి కొత్త వంటలు రుచి చూస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం నెలలో రెండుసార్లు మాంసాహారం, వారంలో ఐదుసార్లు గుడ్లు, ప్రతిరోజూ నెయ్యి వడ్డిస్తారు. కొత్త ఆహార మెనూ రూపొందించిన ప్రభుత్వం దీన్ని అమలు చేసే బాధ్యతను విద్యాశాఖకు అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు కొత్త మెనూ అమలు పరుస్తున్నారు. సమర్థవంతంగా అమలు చేయడానికి కొత్త వంటకాల తయారీపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు . అక్కడ శిక్షణ పొందిన వారితో జిల్లాలోని మిగితా వారందరికీ ప్రాంతాల వారీగా వంటకాల తయారీపై శిక్షణ ఇచ్చారు.

మారిన మెనూ..

ఈ పథకాన్ని అమలు చేసేందుకు స్కూళ్ల ప్రారంభం నుంచే పర్యవేక్షించాలని ఉన్నతాధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. మారిన మెనూ పాఠశాలల పునఃప్రారంభమైన గురువారం నుంచే అమల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రతిరోజు మారే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉదాహరణకు ఉదయం అల్పాహారం కింద సోమవారం ఉప్మా పెడితే మరుసటి రోజు ఇతర వంటకాల్లో ఏదైనా ఒకదాన్ని వడ్డిస్తారు. ఇలా రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి వివిధ రకాల రుచులతో వంటకాలు అందిస్తారు. కొత్తగా రూపొందించిన ఆహార పట్టిక విద్యాలయాల్లో నోటీసు బోర్డుపై పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బాలికల తల్లిదండ్రులకు కూడా దీనిపై శిక్షణ ఇచ్చారు జిల్లాల విభజన తర్వాత కొత్తగా ఏర్పాటైన మండలాల్లోనూ కేజీబీవీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుమారు లక్షలాదికి పైగా విద్యార్థులు వివితిధ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రస్తుతం కొత్త విద్యార్థుల ప్రవేశాలు కొనసాగుతున్నందున ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో ప్రతి ఏటా ప్రవేశాల సంఖ్య పెరుగుతూ వస్తుంది.

మెనూ ఇలా....

ఉదయం: ఉప్మా, జీరా రైస్, పులిహోరా, టమాట కిచిడీ, రాగి జావ, సాంబారు. బూస్టు, పూరి, బోండా, వడ, చపాతి, అరటి పండు

మధ్యాహ్నం: టమాట పప్పుతో అన్నం, నెయ్యి, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్

సాయంత్రం: పకోడి, ఉడకబెట్టిన శనగలు, ఎగ్‌బజ్జీ, బెల్లంపట్టీలు, అల్లం చాయ్, మిల్లెట్ బిస్కెట్లు

రాత్రివేళ: వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు

రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలల్లో కొత్త మెనూ అమలు చేయడం వరకు బాగానే ఉన్నా ఆయా పాఠశాలల్లో వంట చేస్తున్న వారికి వేతనాల పెంపుపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని వంట కార్మికులు వాపోతున్నారు.ఒక్కో పాఠశాలలో సుమారు నాలుగు, నుంచి ఐదుగురు వంట మనుషులు పని చేస్తున్నారు. వారికి ఒక్కొక్కరికి నెలకు 9,500 రూపయాలు చెల్లిస్తున్నారు. ఈ వేతనం తమ కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు. దీనికితోడు కేజీబీవీల్లో కొత్త మెనూ అమలుతో తమకు మరింత భారం పెరిగిందని వాపోతున్నారు. ఇప్పటికే ఉదయం నుంచి రాత్రి వరకు పాఠశాలల్లో పని చేస్తున్నామని కొత్తగా అమల్లోకి తెచ్చిన మెనూతో మరింత భారంగా మారనుందని వంట మనుషులు వాపోతున్నారు. పనికి తగ్గ వేతనం కింద తమకు నెలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాల్లో కొత్త మెనూ అమలుకు చర్యలు తీసుకుంది. బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు రూపొందించిన మెనూ అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు విద్యార్థుల చదువుతో పాటు మెరుగైన భోజనం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాఠశాలలు పునఃప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమలు చేస్తున్నారు ఏ ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యం గా ఉండేందుకు చదువులో ముందు ఉండేందుకు ప్రభుత్వం కే జి బి వి ల బలో పేతము కు కృషి చేస్తుంది

కామిడి సతీష్ రెడ్డి
భూపాల్ పల్లి జిల్లా
9848445134

# భూముల అమ్మకం.. ఆదాయ మార్గాలపై దృష్టి

## రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్


## ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్

హైదరాబాద్ :రాయదుర్గంలో భూమి అమ్మకానికి ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. గతంలో కెసిఆర్ ఇలాగే చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. సంక్షేమం పేరిట దుబారాను ఆపితే కొంతయినా భారం తగ్గుతుంది. కానీ అలా చేయకండా ఉన్న భూములను తెగనమ్ముతున్నారు. కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో అవి ఆగిపోయాయి. లేకుంటే ఈపాటికే ఫలహారంగా మారేవి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి, అమ్మకాలపైనే దృష్టి సారించారు. ఖర్చులు విపరీతంగా పెరగడం చూస్తున్నాం. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడ్డాయి. ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే భారంగా మారిన పథకాలపై సమీక్షలు చేయడం లేదు. కేవలం ఆదాయాలను ఎలా పెంచుకోవాలన్న దానిపైపే దృష్టి సారించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిధులు అవసరం. దీంతో ఆదాయ వనరులను పెంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రధానంగా కమర్షియ ల్ ట్యాక్స్, ఎక్సైజ్, గనులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.. ఆదాయ వనరుల సమీకరణ, లక్ష్యాలపై ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ- సమావేశమైంది. లక్ష్య సాధనకు అన్ని శాఖలు పక్కా ప్రణాళికల తో ముందుకు సాగాలని సబ్ కమిటీ- అధికారులకు సూచించింది. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. కెసిఆర్ హయాంలో ఆజామాబాద్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడలను తరలించి అక్కడ ఉన్న భూములను టెండర్ పెట్టాలని చూశారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జిల్లాల్లో నూతనంగా పారిశ్రామికవాడల ఏర్పాటుకు సర్కారు యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో, పలు ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. జిల్లా పరిధిలో హైదరాబాద్- విజయవా(65), హైదరాబాద్-భూపాలపల్లి(163) జాతీయ రహదారులు ఉండటంతో పాటు- సమీపంలోనే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో రీజనల్ రింగ్‌రోడ్డు వెంట ఇండస్ట్రియల్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్టు- ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఇప్పటికే జిల్లాలో భువనగిరి, చౌటు-ప్పల్, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో పలు పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో టీఎస్ ఐ-పాస్ కింద మొత్తం 1,090 పరిశ్రమలు ఉండగా, వీటి ద్వారా 41,270 మంది ఉపాధి పొందుతున్నారు. టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల కింద 796యూనిట్లు- మంజూరయ్యాయి. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎంఎ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాష్ట్ర ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు ప్రభు త్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా అన్ని శాఖలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న ప్రాంతాల్లో ఆదాయం పెంపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఆయా ప్రాంతాల్లో నగరానికి చేరువలో ఉండటంతో రియల్ ఎస్టేట్‌తో పాటు- ఎక్సైజ్ , వాణిజ్య పన్నులశాఖ ద్వారా సర్కారుకు ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు హైదరాబాద్ సమీపం లో ఉన్న జిల్లాలో పారిశ్రామికాభివృద్ధితో పాటు టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు సన్నద్ధమవుతోంది. జిల్లా కేంద్రాల్లో విలువైన భూములను కాపాడేందుకు కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

# అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం

## నాగమల్లయ్య హత్యపై తీవ్రంగా స్పందించిన ట్రంప్

వాషింగ్టన్ :అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడిరచారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్‌లో భారతీయుడు చంద్ర నాగమల్లయ్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్‌లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు.



గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్ అమెరికాలో నివసించేందుకు దోహదపడిరదని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్ మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్దానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

# పితృపక్షాలకు ప్రసిద్ధం ఈ తీర్థం

## నైమిశారణ్యం సమీపంలో వెలసిన క్షేత్రం

## హత్యహరణ తీర్థంలో ఏటా లక్షల మంది రాక

లక్నో : ఈ నెలలో పితృపక్షాలు నడుస్తున్నాయి. పితృదేవతలకు తర్పణాలు వదులుతున్నారు. తిథుల ప్రకారం తద్దినాలు పెట్టని వారు ఈ మాసంలో పెద్దలకు బియ్యం ఇస్తుంటారు. పుష్కరా లసమయంలోనూ నదీ తారాల్లోనూ, ప్రత్యేకించి గయలో శ్రాద్దాలుపెడుతారు. కాశీ కూడా ఇందుకు అనువుగా భావిస్తారు. అయితే మరో తీర్థం కూడా ఇందుకు ప్రత్యేకించి ఉంది. మన దేశంలో అనేక ప్రాముఖ్య పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్ర స్థలాలు ఉన్నాయి. ఒకొక్క స్థలం ఒకొక్క విశిష్టతని కలిగి ఉంటుంది. అదే విధంగా మన దేశంలో పితృపక్ష సమయంలో ఒక తీర్థయాత్ర స్థలంలో శ్రాద్ధ కర్మలను నిర్వహించడం. తర్పణం విడవడం.. పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, వారు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ ప్రదేశం శతాబ్దాలుగా సంచరిస్తున్న ఆత్మలకు మోక్షానికి మార్గదర్శకంగా పరిగణించబడుతుంది. ఇక్కడే పాండవులు తమ పూర్వీకులకు శ్రాద్ధ కర్మలను నిర్వహించినట్లు- స్థల పురాణం..ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఉన్న హత్య హరణ తీర్థం,పితృపక్ష సమయంలో ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుంది. ఈ పవిత్ర స్థలం పూర్వీకులను ఋణం నుంచి విముక్తి, చేయడమే కాదు సంచరించే ఆత్మలకు శాంతిని, మోక్షాన్ని అందించే తీర్థ యాత్రా స్థలంగా యుగయుగాల కాలం నుంచి ప్రసిద్ధి చెందింది. రామాయణం, మహాభారత కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ప్రదేశాన్ని మరింత ముఖ్యమైనవిగా చేశాయి. భూమి మధ్యలో ఉన్న పవిత్ర స్థలం ఈ పుణ్యక్షేత్రం హర్దోయ్ జిల్లాలోని బెనిగంజ్ ప్రాంతంలో ఉంది. ఈ ప్రదేశం భూమి మధ్యలో ఉందని చెబుతారు. పితృపక్ష సమయంలో ఈ ప్రదేశం ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుందని నమ్ముతారు. ఇక్కడ చేసే నిర్వహించే శ్రాద్ధ కర్మలు, ప్రార్థనలు నేరుగా పూర్వీకులకు చేరుతాయని నమ్మకం. అందుకే పితృపక్ష సమయంలో ఈ తీర్థయాత్రా స్థలంలో భారీ రద్దీ నెలకొంటుంది. సంచరిస్తున్న ఆత్మలకు శాంతి, మోక్షం ఇచ్చే ప్రదేశం హర్దోయ్ లోని బెనిగంజ్ ప్రాంతంలో ఉన్న హత్యహరన్ తీర్థం ప్రాముఖ్యత రామాయణం, మహాభారతకాలం నాటిది. వేదాల ప్రకారం ఈ ప్రదేశం ఒకప్పుడు శివుడు తపస్సు చేసిన ప్రదేశం. శివ పురాణం ప్రకారం పార్వతి దేవి దాహం తీర్చడానికి.. శివుడు సూర్య భగవానుడికి అర్ఘం ఇస్తూ.. ఆ నీటి ద్వారా ఒక చెరువును సృష్టించాడు. అప్పుడు పార్వతి దేవి ఈ చెరువులోని నీటిని తాగింది. సూర్య గ్రహణం రోజున దానం చేయడం ఫలవంతం.. వేటిని దానం చేయాలంటే.. మహాభారత యుద్ధం తర్వాత పాండవులు యుద్ధంలో మరణించిన తమ కుటుంబ సభ్యులకు ఇక్కడే తర్పణం ఆచరించారు.

### పల్లీలను నేరుగా తినడం కన్నా మొలకెత్తించి తింటేనే

# ఎంతో మంచిది



పల్లీలను మనం తరచూ తింటూనే ఉంటాం. వీటితో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. కొందరు పల్లీలతో చేసే తీపి వంటకాలను ఇష్టపడతారు. ఇంకొందరు వీటితో తయారు చేసే కారం వంటకాలను ఇష్టపడతారు. పల్లీలను మసాలా కూరల్లోనూ వేస్తుంటారు. వీటితో చట్నీలను తయారు చేస్తారు. అయితే పల్లీలను ఇలా తినడం కన్నా రోజూ నీటిలో నానబెట్టి వాటిని మొలకెత్తించి తినడం ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. పల్లీలను మొలకెత్తించి తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. సాధారణ పల్లీల కన్నా మొలకెత్తిన పల్లీల్లో పోషకాల శాతం అధికంగా పెరుగుతుంది. అందువల్ల మొలకెత్తిన పల్లీలను తింటుంటే రెట్టింపు మొత్తంలో పోషకాలను పొందవచ్చు. పైగా అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

**పోషకాలు అధికం..**సాధారణ పల్లీల్లో ఉండే పలు రకాల ఎంజైమ్‌లు పల్లీలు మొలకెత్తగానే పోషకాలుగా మారుతాయి. కనుక మొలకెత్తిన పల్లీలను తింటే మేలు జరుగుతుంది. మొలకెత్తిన పల్లీల్లో ఉండే పోషకాలను శరీరం కూడా సులభంగా శోషించుకుంటుంది. దీంతో శరీరానికి పోషణ లభిస్తుంది. పోషకాహార లోపం తగ్గుతుంది. మొలకెత్తిన పల్లీల్లో పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటాయి. పల్లీలను మొలకెత్తించడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం పెరుగుతుంది. పల్లీల్లో రెస్వెరెట్రాల్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. పల్లీలను మొలకెత్తిస్తే దీని శాతం పెరుగుతుంది. ఇది వయస్సు మీద పడకుండా చేస్తుంది. వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖంపై, చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే రెస్వెరెట్రాల్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. ఇది కీళ్ల నొప్పులు, వాపులను తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..** మొలకెత్తిన పల్లీల్లో ఫైటిక్ యాసిడ్ అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే మినరల్స్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్, జింక్, మెగ్నిషియం వంటి పోషకాలు మనకు అధికంగా లభిస్తాయి. మొలకెత్తిన పల్లీల్లో ఫైబర్ అధిక మొత్తంలో ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఈ పల్లీల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. ఈ పల్లీలను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు.


**నాన్ వెజ్ తినని వారికి..** మొలకెత్తిన పల్లీల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. నాన్ వెజ్ తినని వారికి ఇవి అత్యుత్తమ ప్రోటీన్లను అందిస్తాయి. ప్రోటీన్ల వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో అతి ఆకలి తగ్గుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. సాయంత్రం సమయంలో చిరుతిళ్లను తినే బదులు మొలకెత్తిన పల్లీలను తింటే రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం పొందవచ్చు. మొలకెత్తిన పల్లీలను తింటే వాటిల్లో ఉండే ఫైబర్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా మొలకెత్తిన పల్లీలను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

### భూగోళానికి రక్షణ కవచం...

# ఓజోన్ పొర

- ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడిన సహజ అణువు
- సూర్య కిరణాలు నేరుగా పడకుండా ఫిల్టర్ చేసేదే ఓజోన్ పొర
- నేడు అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** సూర్యుని నుంచి వెలువడే కిరణాలు భూమిపై నేరుగా పడకుండా అందులో ఉండే అతినీలలోహిత వికిరణాలును ఓజోన్ పొర ఫిల్టర్ చేసి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. భూగోళానికి రక్షణ కవచంగా ఉంటున్న ఓజోన్ పొర పరిరక్షణ కోసం ఐక్యరాజ్య సమితి ఆదేశానుసారం ప్రపంచదేశాలు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొర అక్కడక్కడ పల్చబడి రంధ్రాలు ఏర్పడడం, రంధ్రాల కారణంగా కలిగే అనర్థాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ఏర్పాటుచేసింది.




**ఓజోన్ పొర క్షీణతపై పరిశోధనలు...**
ఓజోన్ పొర క్షీణించిపోతోందని మాంట్రియల్ ప్రొటోకాల్ అనే సంస్థ, ఓజోన్ పొర క్షీణతపై జరిపిన అనేక పరిశోధనలను 1987లో తన నివేదికలో తెలిపింది. ఈ నివేదిక ఆధారంగా ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాల నియంత్రణకు రూపొందించిన మాంట్రియల్ ప్రొటోకాల్‌పై ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 1987, సెప్టెంబర్ 16న సంతకాలు చేసి ఈ ప్రోటోకాల్ ను ఆమోదించాయి.ఆ తరువాత 1994, సెప్టెంబర్ 16న మరో సమావేశం జరిపి, ఓజోన్ క్షీణతను అరికట్టాలని నిర్ణయించాయి.

**ఓజోన్ పొర అంటే...**
ఓజోన్ అనేది మూడు ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడిన సహజ అణువు, దీని రసాయన సూత్రం %ూ3%. ఓజోన్ పొర ప్రధానంగా స్ట్రాటో ఆవరణం యొక్క దిగువ భాగంలో కనిపిస్తుంది, భూమి ఉపరితలం నుండి సుమారు 15 నుండి 35 కిలోమీటర్ల ఎత్తులో ఉంటుంది, అయితే దాని మందం కాలానుగుణంగా మరియు భౌగోళికంగా మారుతుంది.

**ఎందుకు పల్చబడి పోతుంది...**
పారిశ్రామిక విప్లవం వల్ల పరిశ్రమల స్థాపన పెరగడం,మోటారు వాహనాల వినియోగం పెరగడం, అవి విడుదల చేసే కాలుష్య వాయువులైన కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ దయాక్సైడులు వాతావరణంలోకి చేరడం, జెట్ ప్లేన్ నుండి విడుదయ్యే ఏరోసాల్స్,ఏసీల నుండి, రిఫ్రీజిరేటర్ల నుండి విడుదలయ్యే క్లోరోఫ్లోరోకార్బన్ (సీఈఎఫ్సీ)లలో ఉండే క్లోరిన్, బ్రోమిన్ వంటి రసాయనాలు స్ట్రాటో ఆవరణంలోకి చేరి, అక్కడ ఉండే ఓజోన్ అణువుతో చర్యలు జరిపి ఓజోన్ ను కొద్ది కొద్దిగా క్షీణింపజేస్తాయి, తద్వారా ఓజోన్ పొర పల్చబడడం కానీ రంధ్రాలు పడడం కానీ జరుగుతుంది.

**ఓజోన్ పొర క్షీణత పర్యవసానాలు...**
ఓజోన్ పొర క్షీణించడం వల్ల అతినీలలోహిత రేడియేషన్ కారణంగా చర్మ క్యాన్సర్, కంటిశుక్లం వంటి ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయి. పర్యావరణ పరంగా చూస్తే మొక్కల్లో కిరణజన్య సంయోగక్రియ మీద తీవ్రమైన ప్రభావం పడి, సముద్ర జీవులు ప్రభావితమవుతాయి,తద్వారా ఆవాసాలు, ఆవరణవ్యవస్థలు దెబ్బతింటాయి. విపరీతంగా వాతావరణ మార్పులు జరుగుతాయి.

### ఓజోన్-క్షీణత పదార్థాలను నియంత్రించాలి...

**బి. ప్రభాకర్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయుడు**
**మహాదేవపూర్ జయశంకర్ భూపాలపల్లి**



ప్రకృతిలో జరుగుతున్నపర్యావరణ మార్పులపై, ఓజోన్ పొర క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. అడవులు వల్ల ప్రకృతికి జరుగుతున్న ప్రయోజనాలను సామాన్యులకు అర్థం అయ్యేలా ప్రచారం చేయాలి. అడవుల నరికివేతను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మొక్కలను విరివిగా పెంచడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ఇప్పటికే చాలా దేశాల్లో అడవుల పరిరక్షణకై ఎన్నో ఎన్‌జిఓలు పనిచేస్తున్నాయి. మనమూ ఇలాంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో కార్యకర్తలై కదం తొక్కాలి..



### డ్రాగన్ ఫ్రూట్‌ను

# తప్పకుండా తినాల్సిందే

**ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది తమ రోజువారి ఆహారంలో భాగంగా పండ్లను తింటుంటారు. పండ్లలో మనకు అనేక రకాలు లభిస్తుంటాయి. కొన్ని ఏడాది పొడవునా లభిస్తే, మరికొన్ని పండ్లు మనకు సీజన్లలోనే అందుబాటులో ఉంటాయి. అయితే వాటిల్లో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లను ప్రస్తుతం మన దేశంలోనూ అనేక ప్రాంతాల్లో పండిస్తున్నారు. చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు మనకు కనిపిస్తాయి. లోపలి గుజ్జు తెలుపు రంగులో చిన్నపాటి మచ్చల్లాంటి గింజలను కలిగి ఉంటుంది. ఈ పండు తియ్యగా ఉండదు. కానీ అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల మనకు అసలు ఏవైనా లాభాలు కలుగుతాయా..? అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.**


**రోగ నిరోధక శక్తికి..**
డ్రాగన్ ఫ్రూట్‌లో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, బీటాలెయిన్స్ అనబడే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల ముఖంపై ఉండే ముడతలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఎరుపు రంగులో తొక్క ఉండే పండ్లు కూడా ఉంటాయి. వీటిల్లో బీటాలెయిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో అధికంగా ఉండే విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక వర్షాకాలంలో డ్రాగన్ ఫ్రూట్‌ను కచ్చితంగా తినాల్సి ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**
డ్రాగన్ ఫ్రూట్‌లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. డ్రాగన్ ఫ్రూట్ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే ఫైబర్ కారణంగా ఈ పండ్లను తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి.

## మార్కెట్

### ఫ్లాట్‌గా దేశీయ

# మార్కెట్ సూచీలు



దేశీయ మార్కెట్లు ఈ వారాన్ని ఫ్లాట్‌గా ప్రారంభించాయి అంతర్జాతీయ మర్కెట్లోని మిశ్రమ సంకేతాల నడుమ మన సూచీల్లో ఊగిస లాట కనిపిస్తోంది. ఉదయం 9.32 గంటల సమయంలో సెన్సెక్స్ 5 పాయింట్ల నష్టంతో 81,899 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ 12 పా యింట్లు నష్టపోయి 25,101 వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 88.29 గా ఉంది. ఏ షేర్లు ఎలా..? నిఫ్టీ సూచీలో హీరో మోటార్‌కార్ప్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటా ర్స్, మారుతీ సుజుకీ, హిందాల్కో షేర్లు లాభాల్లో ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, ఆసియన్ పెయింట్స్, బజా జ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్ నష్టాల్లో కదలాడుతున్నాయి. శుక్రవారం అమె రికా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. నేడు ఆసియా మార్కెట్ల సూచీలు అదే బాటలో పయనిస్తున్నాయి. ఈ వారంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ (16-17 తేదీల్లో)తో పాటు పలు కేంద్ర బ్యాంకులు తమ పరపతి విధాన నిర్ణయాలను వెలువరించనున్నాయి. ఫెడ్, కీలక రేట్లలో 25 బేసిస్ పాయింట్లు కోత వేయొచ్చన్న అంచనా లున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

# సూచీలకు స్వల్ప నష్టాలు...

గత వారం వరుస లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలను చవిచూశాయి. బ్యాంక్ నిఫ్టీ, మిడ్ క్యాప్ ఇండెక్స్ మాత్రం లాభాలను ఆర్జించాయి. గత వారం వరుస లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభిం చాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలను చవిచూశాయి. బ్యాంక్ నిఫ్టీ, మిడ్ క్యాప్ ఇండెక్స్ మాత్రం లాభాలను ఆర్జించాయి. మంగళ, బుధ వారాల్లో యుఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్ల విషయంలో నిర్ణయాన్ని వెల్లడించ నుంది. దీంతో మదుపర్లు కాస్త అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో సోమవారం




సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలను చవిచూశాయి గత శుక్రవారం ముగింపు (81, 904)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభనష్టాలతో దోబూచులాడింది సోమ వారం సెన్సెక్స్ 81,998-81,744 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 118 పాయింట్ల నష్టంతో 81, 785 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 44 పాయింట్ల నష్టంతో 25, 069 వద్ద స్థిరపడింది సెన్సెక్స్‌లో వోడాఫోన్ ఐడియా, ఎస్బీఐ కార్డ్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, ఇండియన్ రెన్యుబుల్, హడ్కో షేర్లు లాభాలను ఆర్జించాయి. బయోకాన్, ఆసియన్ పెయింట్స్, సిప్లా, బంధన్ బ్యాంక్, ఎమ్ అండ్ ఎమ్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 258 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 78 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.21గా ఉంది.


# ఐటీ రిటర్నుల గడువు పొడిగించట్లేదు: కేంద్రం స్పష్టత




గత ఆర్థిక సంవత్సరానికి(2024-25) గాను ఎలాంటి జరిమా నాలు లేకుండా ఆదాయపు పన్ను రిటర్నులు (ఐటీఆర్) దాఖలు చేసేందుకు గడువు సోమవారం (సెప్టెంబరు 15)తో ముగియ నుంది. ఈ గడువును పొడిగించినట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆదాయపు పన్ను విభాగం ఖండించింది. ఐటీ రిటర్నుల దాఖలుకు ఎలాంటి పొడిగింపు లేదని స్పష్టం చేసింది. "ఐటీఆర్ ఫైలింగ్ గడువును ఇప్పటికే జులై 31 నుంచి సెప్టెంబరు 15 వరకు పొడి గించాం. దీన్ని సెప్టెంబరు 30వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రచా రం జరుగుతోంది. అది నకిలీ సమాచారం. ఐటీఆర్ దాఖలుకు సెప్టెంబరు 15 చివరి తేదీ. ఫేక్ న్యూస్‌ను నమ్మొద్దు. ఆదాయపు పన్ను విభాగం అధికారికంగా ఇచ్చే అప్‌డేట్లను ఎప్పటికప్పుడు చూసుకోవాలని పన్ను చెల్లింపుదారులను కోరుతున్నాం. ఐటీఆర్ ఫైలింగ్ పన్ను చెల్లింపులపై సందేహాలు తీర్చేందుకు 24ఐ7 హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. కాల్స్, లైవ్ చాట్స్, వెబ్ సెషన్స్, ఎక్స్‌లోనూ పన్ను చెల్లింపుదారులకు సపోర్ట్‌గా ఉంటున్నాం" అని ఆదాయపు పన్ను విభాగం తమ 'ఎక్స్' ఖాతాలో స్పష్టం చేసింది. ఇప్పటివరకు దాదాపు 6 కోట్లకు పైగా పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు ఐటీ విభాగం పేర్కొంది. ఇ-వెరిఫై అయిన రిటర్నులు 5.51 కోట్లు ఉన్నాయని, ఇందులో 3.78 కోట్ల వరకూ పరిశీలన పూర్తయ్యిందని తెలిపింది. రూ.3 లక్షలకు మించి ఆదాయం ఉన్నవారందరూ త్వరగా రిటర్నులు దాఖలు చేయాలని సూచించింది. కొత్త, పాత పన్ను విధానంలో ఏది ప్రయోజనమో చూసుకోవాలని తెలిపింది. మోసపూరిత మినహాయింపులు చూపించి, రిఫండును కోరడం తప్పు అని, తర్వాత కాలంలో ఇది నోటీసులకు, జరిమానాలకు దారితీస్తుందని హెచ్చరిస్తోంది.

# మదుపర్ల అప్రమత్తత.. వరుస లాభాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో మన మార్కెట్ సూచీలూ నష్టాలు చవిచూశాయి. దీంతో సెన్సెక్స్ ఐదు రోజుల వరుస లాభాల తర్వాత నష్టపోయింది. ముఖ్యంగా వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం నిర్ణయం వేళ (16, 17 తేదీల్లో) మదుపర్లు అప్రమత్తత పాటిస్తుండడం, మార్కెట్‌ను ఉత్సాహపరిచే అంశాలేవీ లేకపోవడంతో సూచీలు డీలా పడ్డాయి. ఈసారి ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు రాణించడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 81,925.51 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,904.70) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా లాభనష్టాల మధ్య కదలాడిన సూచీ.. చివరికి 118.96 పాయింట్ల నష్టంతో 81,785.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.20గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, టైటాన్, సన్‌ఫార్మా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ,



రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.12 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,645 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## అమెరికాలో ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసిన ముకేశ్ అంబానీ

భారత దిగ్గజ పారిశ్రామిక వేత్త, ఆసియాలోనే అత్యంత సంపన్నుడుగా పేరుగాంచిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ గురించి ఒక వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది. అంబానీకి ప్రపంచవ్యాప్తంగా ఖరీదైన ఆస్తులు, విలాసవంతమైన ఇల్లు ఉన్న విషయం తెలిసిందే. అమెరికా, దుబాయ్ సహా పలు ప్రధాన నగరాల్లో రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. తాజాగా ఆయన అగ్రరాజ్యం అమెరికాలో ఓ ఇంటిని కొనుగోలు చేసినట్లు సమాచారం. న్యూయార్క్ నగరంలో అత్యంత విలాసవంతమైన ఇంటిని ముకేశ్ అంబానీ కొనుగోలు చేసినట్లు తెలిసింది. ట్రైబెకా ప్రాంతంలో టెక్ బిలియనీర్ రాబర్ట్ పెరాకు చెందిన ఈ ఇంటిని 17.4 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్నారు. భారత కరెన్సీ ప్రకారం దాని విలువ రూ.153 కోట్లు అని సమాచారం. ఈ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాపర్టీని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) అమెరికా విభాగం కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా, ముకేశ్ అంబానీ రెండేండ్ల క్రితం న్యూయార్క్‌లోని మాన్‌హట్టన్‌లో విలాసవంతమైన ఇంటిని విక్రయించిన విషయం తెలిసిందే. మాన్‌హట్టన్ వెస్ట్ విలేజ్‌లో గల హడ్సన్ నదీ తీరాన అపార్ట్‌మెంట్‌లోని నాలుగో ఫ్లోర్‌లో 2,406 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ లగ్జరీ ఇంటిని అంబానీ 9 మిలియన్ డాలర్లకు (భారత కరెన్సీ ప్రకారం.. రూ.74.5 కోట్లు) విక్రయించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ ఇంటిని విక్రయించిన రెండేళ్లకే న్యూయార్క్ నగరంలోనే మరో లగ్జరీ ఇంటిని అంబానీ కొనుగోలు చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ భవంతిని టెక్ బిలియనీర్ రాబర్ట్ పెరా 2018లో దాదాపు 20 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. దాన్ని లగ్జరీ హోమ్‌గా అభివృద్ధి చేయాలని భావించారు. కానీ ఆ ప్రణాళికలు కార్యరూపం దాల్చకపోవడంతో దాన్ని అమ్మేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా 2021లో 25 మిలియన్ డాలర్లకు ఆ ఇంటిని విక్రయానికి పెట్టారు. తాజాగా, ముకేశ్ అంబానీ కుటుంబం ఈ భవంతిని సొంతం చేసుకుంది.

## స్పైస్‌జెట్ ఉద్యోగులకు జీతాలు చెల్లింపుల్లో ఆలస్యం..!

ప్రముఖ చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో మరోసారి జాప్యం చేస్తోంది. రూ.55,000 వరకు వేతనం కలిగిన జూనియర్ ఉద్యోగులు ఆగస్టు నెలకు సంబంధించి జీతం టైమ్‌కు అందుకోగా.. సీనియర్ సిబ్బంది ఆలస్యంగా జీతాలు అందుకుంటున్నట్లు సమాచారం. కొందరికీ ఇప్పటికీ జీతాలు అందలేదని తెలిసింది. సీనియర్ సిబ్బంది ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ స్థాయి, అంతకంటే ఎక్కువ స్థాయిలో ఉన్న వారికి కనీసం 10-15 రోజులు ఆలస్యంగా వేతనాలు అందుతున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై సంస్థ ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. గత ఆర్థిక సంవత్సరం స్పైస్‌జెట్ వార్షిక నివేదిక ప్రకారం, సంస్థలో 4,894 మంది శాశ్వత సిబ్బందితో సహా మొత్తం 6,484 మంది ఉద్యోగులు ఉన్నారు. కాగా, గతంలో ఈ సంస్థ అనేకసార్లు తమ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంలో జాప్యం చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.

# నడిగడ్డ తండావాసులను.. ఇబ్బందులకు గురి చేయొద్దు

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్‌నాయక్

**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 15 (నినాదం) :** నడిగడ్డ తండా వాసులను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి నడిగడ్డ తాండాలో జిల్లా ఎస్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందు ప్రజలను కాపాడుకోవాలని, ఆ తర్వాతే ఆస్తులను కాపాడాలని, అంతేగానీ ఆస్తుల కోసం పేద ప్రజల ఇళ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ పూర్తిగా రాజ్యాంగ బద్ధమైన




సంస్థ అని, గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు సమస్యలు పరిష్కారానికి ముందుంటుందని వివరించారు. నడిగడ్డ తండా లోపలికి ఎట్టి పరిస్థితుల్లోను సిఆర్పిఎఫ్, కస్టోడియన్ అధికారులు, సిబ్బంది వెళ్ళొద్దని, వీలైతే నివాసాలు ఉండే ప్రాంతం వరకు హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేసి మిగిలిన స్థలాన్ని రక్షించాలని ఆయన సూచించారు. ఇందుకు సంబంధించి వారంలోగా తనకు పూర్తి నివేదిక సమర్పించాలని హుస్సేన్ నాయక్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ వేదిక సమస్యల పరిష్కారానికి తొలిమెట్టు గా మారుతుందని అన్నారు.
కేంద్ర ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ నడిగడ్డ తాండా వాసులకు కావాల్సిన సదుపాయాలన్నీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కస్టోడియన్ అధికారి కమలేశ్, సీఆర్పీఎఫ్ అధికారి అమిత్ మిశ్రా, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, జిల్లా ఎస్టీ వెల్ఫేర్ అధికారి కే.ఈ. రామేశ్వరి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇన్ఫోసిస్ ఉద్యోగి మృతి



**జిన్నారం, నినాదం:** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు అబ్దుల్లాపూర్మెట్ సమీపంలో ఘోర ప్రమాదం సంభవించింది. ఇన్ఫోసిస్ ఉద్యోగులకు విషాదం తెచ్చింది. సరదాగా స్నేహితులతో కలిసి ఆలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాత్రి 9 గంటల సమయంలో కారు బోల్తా పడడంతో ఇన్ఫోసిస్ ఉద్యోగిని సౌమ్య రెడ్డి అక్కడి కక్కడే మృత్యువాత పడింది.మరో ముగ్గురి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్న ఉద్యోగిని సౌమ్యారెడ్డి స్వస్థలం ,సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం వావిలాల గ్రామం, ఈ సంఘటనతో స్థానికంగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జూల అండాలు, యార్లగడ్డ స్వరూప రాణి, అలియాబాద్ ప్రమీల గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి పథకంలో దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి ఐన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**జవహర్‌నగర్, సెప్టెంబర్ 15 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీలో కేర్ హౌస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైఫ్ లైన్ మెడిక్యూర్, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రుల అనుసంధానంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 150 మందికి పైగా బీపీ, షుగర్, జనరల్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం వారి ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా మందులు అందజేసి, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.కేర్ హౌస్ ఫౌండేషన్ కో-ఫౌండర్ రేంజుమోన్ జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుంటే సమాజం బాగుంటుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సార, స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సీనియర్ మేనేజర్ మహేందర్, అనిత సీనియర్ అప్టెమ్రిస్ట్, లైఫ్ లైన్ మెడిక్యూర్ ఇంచార్జి శ్రీదేవి, గణేష్, అంజి, మథర్ థెరిస్సా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బూడిద వేంకటేష్, మంజుల, రవి, కిషోర్, రమేష్ చారి, భాస్కర్ గౌడ్, శారదా, బాల మురళి, సుధా, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు కాలనీ నివాసులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 15 (నినాదం) :** అక్టోబర్ 12న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి పల్స్ పోలియో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంలో జిల్లా వైద్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఐదేళ్ళ లోపు పిల్లలు 4 లక్షల తొంబై వేల మంది పిల్లలు ఉన్నట్లు సర్వే లో గుర్తించడం జరిగిందని అన్నారు. అక్టోబర్ 12న ఆదివారం పోలియో భూత్ లలో పోలియో చుక్కలు వేస్తారని తప్పనిసరిగా అందరూ ఆ రోజు భూత్ లోకి వెళ్ళి చుక్కలు వేయించాలని సూచించారు. 13 నుండి 15 వ తేదీ వరకి ఇంటింటికి వెళ్ళి ఆశ వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు పోలియో చుక్కలు



వేసే కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. అంగన్వాడీ సిబ్బందిని, ఆరోగ్య కార్యకర్తలను ఆశ కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు చేయడం జరిగిందని తెలిపారు, పాఠశాలల పిల్లలకు, ఇతర 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసి ఈ మహమ్మారి దరిదాపులోకి రాకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదికారులు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం



**జవహర్‌నగర్ సెప్టెంబర్ 15 (నినాదం):** ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ కింది ప్రసాద్ గౌడ్ పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ సత్యనారాయణపురం కాలనీలో బంధన రవి అనారోగ్యానికి గురికాగా స్పందించిన బి ఆర్ఎస్ నాయకులు సమస్యను స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే చొరవతో రూ. 21000 రూపాయలను మంజూరు చేయించారు. మాజీ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సహాయంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్థానిక నాయకులు బండపిండి ప్రసాద్ గౌడ్, సిద్దులు యాదవ్ ,అంకారావు లు సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక గొప్ప వరం లాంటిదని గరీబోళ్ళు ఎక్కువగా నివసించే జవహర్ నగర్ లో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం బందన రవికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



**అల్వాల్, సెప్టెంబర్15 (నినాదం):** వికలాంగుల పెన్షన్ 6000 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో అల్వాల్ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో వికలాంగులు వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు పెన్షన్ పెంచలేదని వికలాంగులు వృద్ధులు తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేపట్టినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ మాదిగ, డప్పు రాజు, సురేష్ ,రామచంద్ర మాదిగ ,బచ్చల కూర స్వామి, నర్సింగరావు ,రమేష్ ,మధు, వెంకటేష్ ,కురుమయ్య ,నాగమ్మ, దేవమ్మ, పోచమ్మ, బాలమ్మ, షేక్ షబానా తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుంది

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం):** ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుంది అని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వాస్తునారి బీసశక్త్ పరివార్ అభియాన్, సన్నాహక కార్యక్రమము జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు శిబిరాలను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది.ఇంటింటా స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ, మహిళలకు స్పెషల్ డ్రైవ్ ను ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసేందుకు సిద్ధమైందని ఎన్ సి డి సెంటర్లు క్యాన్సర్ డే కేర్ సెంటర్లు , ముఖ్యంగా బీపీ షుగర్ క్యాన్సర్ లాంటి వ్యాధులు



వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ అయితే తగిన చికిత్స మందులు ఇస్తారని యువతులకు పలు ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పించనున్నారని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి తెలియపరిచారు. ఈ కార్యక్రమమునకు ఎంపీ ఎమ్మెల్యే జిల్లా అధికారులు పాల్గొంటారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డాక్టర్ శ్రీకాంత్, డా.సుప్రియ, డాక్టర్ శైలజ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యలు పరిష్కరించాలని సోమవారం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి మాజీ టి పి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఫిర్యాదు చేస్తూ సమస్యలను వివరించారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కరించి ప్రజలకు సహకరించాలని సొంటి రెడ్డి పున్నారెడ్డి ఉప కమిషనర్ కు తెలిపారు. సూట్ రెడ్డి పున్నారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఉప కమిషనర్ మల్లారెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.




## మహిళలపై హింసను నివారించేందుకు కృషి చేయాలి

### జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్

**రంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 15 (నినాదం) :** మహిళలపై జరిగే హింసాత్మక చర్యలను, వేధింపులను నివారించడానికి కృషి చేయాలని, మహిళలకు అండగా నిలవాలని సంబంధిత అధికారులను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ ఆదేశించారు. సోమవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డా.అర్చన మంజుదార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'జన సునవాయి' పేరుతో సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో బాధిత మహిళలు అందించిన పలు ఫిర్యాదులను ఆమె పరిశీలించి, వివిధ రకాల సమస్యలతో సతమతమయ్యే బాధిత మహిళలకు అధికార యంత్రాంగం అండగా నిలవాలని, తగిన విధంగా తోడ్పాటు అందించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చనా మజుందార్ పేర్కొన్నారు. వారు అందించే వినతులు, పోలీసు కేసుల విషయంలో చొరవ చూపాలని, పరిపాలనాపరమైన, న్యాయపరమైన సేవలను స్నేహపూర్వక వాతావరణంలో అందించాలని సూచించారు. క్లిష్టమైన పరిస్థితుల్లో భరణం వచ్చేలా, స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు సూచించారు. ముందుగా బాధితుల సమస్యలను అర్చనా మజుందార్ విన్నారు. కేసు పూర్వాపరాలను,తాజాస్థితి, ఇప్పటి వరకు



తీసుకున్న చర్యల గురించి సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై అధికారులు మరింత చొరవ చూపాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మహిళలు 56 వినతులను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన కేసులను పెండింగ్లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జాతీయ మహిళా కమిషన్ సభ్యులు ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని 56 పెండింగ్ కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. గృహహింస కేసులకు సంబంధించి పోలీసులు నిర్లక్ష్యం వహించద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ళ శారద, డిఎస్పీలు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, సంబంధిత అధికారులు పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై ట్రేడ్ లైసెన్స్ పేరుతో కొరడా జులిపించడం తగదు

### మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (నినాదం):** కుత్బుల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని విద్యార్థులకు విజ్ఞాన అందించే ప్రైవేట్ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలంటూ నోటీసులు జారీ చేయడం ఎంతవరకు సమంజసమని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ నరసింహను కుత్బుల్లాపూర్ మండల ప్రైవేట్ పాఠశాల యజమాన్యలతో కలిసి సురేష్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ఆఫ్ తెలంగాణ , ప్రైవేట్ పాఠశాలలకు, విద్యా సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ అవసరం లేదు అని 2022వ సంవత్సరంలో ఆదేశాలిచ్చిందని ఉప కమిషనర్ కు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి అనాలోచిత చర్యల వల్ల మధ్యతరగతి పాఠశాలపై తీవ్రప్రభావం చూపుతుందని, పాఠశాల యాజమాన్యాలు దివాళా తీసే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అనాలోచిత చర్యలను వెంటనే పునరాలోచించి ట్రేడ్ లైసెన్స్ విధానాలను తొలగించాలని ఆయన సూచించారు. ప్రభుత్వము పునర్ ఆలోచన చేయని





పక్షంలో పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.మున్సిపల్ పరిధిలోని చాలా వరకు ఇండ్లకు 100% వంద శాతం పన్ను వేస్తున్నారు. సుభాష్ నగర్ డివిజన్లో నివసిస్తున్న చాలామంది ప్రజలు కడు నిరుపేదలని అలాంటి వారిపై పన్నుల పేరుతో అధిక భారం మోపకూడదని సూచిస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డితో పాటు డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు ఉన్నారు.

## భగవాన్ ఫౌండేషన్ అభివృద్ధి పనులు ప్రారంభం




**మహేశ్వరం, సెప్టెంబర్ 15( నినాదం):** అదిరా ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల ఇండస్ట్రీ దినదిన అభివృద్ధి చెందాలని వాటర్ బోర్వెల్ పనుల కు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ప్రారంభించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని చైర్మన్ కుటుంబ సభ్యులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భక్తుల స్నేహితులు బంధువులు మిత్రులు పెద్దలు సభ్యుల మధ్య ఆశ్రమం అభిషేకం ప్రత్యేక పూజలు స్వామివారి దర్శించుకొని పూజ తీర్థప్రసాదాలు మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లుగా చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. దసరా, బతుకమ్మ , దీపావళి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. స్థానిక సమస్యలు ఏమన్నా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని భక్తులకు చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అడ్వాన్సుగా నవరాత్రి ఉత్సవం దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ సభావట్ రాజారం, భక్తులు , జనసేన అధ్యక్షులు సభావట్ రవి నాయక్,కృష్ణ నాయక్, అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక అభివృద్ధికి విశ్వేశ్వరయ్య కృషి స్ఫూర్తిదాయకం



**జిన్నారం, నినాదం:** పటాన్ చేరు పట్టణ పరిధిలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలు అంబేద్కర్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రుద్రారం శంకర్, యువ నాయకులు పృథ్వీరాజ్, విజయ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఇంజనీరింగ్ మహాను బావుడు విశ్వేశ్వరయ్య - చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సాంకేతిక అభివృద్ధిలో ఆయన సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు చేపట్టాలి అని ఆయన అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలు గొప్పవని నగర అభివృద్ధి కోసం నగరంలోని ప్రజలందరికీ తాగునీరు ఇబ్బందులు ఉండకుండా డ్యాములు కట్టడంలో తన నైపుణ్యం నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, షణ్ముఖ ,సతీష్ ,వెంకటేశం గౌడ్, వీరేష్ ,ప్రభు ,నిరంజన్ గౌడ్ పాల్గొన్నారు.

## తులసి వెంకట రమణాచార్యులకు సన్మానం



**అల్వాల్, సెప్టెంబర్ 15 (నినాదం):** మల్కాజ్ గిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ ప్రాంతానికి చెందిన కవి రచయిత తులసి వెంకట రమణా చార్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఓరియంటల్ విభాగంలో మసన చెన్నప్ప రచనలు పరిశీలనలి అనే అంశం పై డా చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు, ఈ సందర్భంగా ఓయుఅధికారులు ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా అక్షర కౌముది సంస్థ పక్షాన డా తులసి వెంకట రమణా చార్యుల దంపతులనును ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో ఘనంగా సత్కరించారు, కార్యక్రమంలో అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మి,ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి, కోశాధికారి బచ్చల మాధవి,కార్యవర్గ సభ్యులు కండ్లకుంట నరసింహాచార్యులు గుటూరు సత్యనారాయణ, మహాలక్ష్మి రామచంద్రుడు కవి మిత్రులు సుధామత్రేయ రఘునాథ రెడ్డి, తాళ్లూరి వెంకట కృష్ణ సుజాత ముదిగొండ సంతోష్ కుమార్ శర్మ ,సూరినేని రమేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు,సన్మాన గ్రహీత డా తులసి రమణా చార్యులు మాట్లాడుతూ నా పరిశోధ పూర్తి చేయడానికి సహకరించిన వారందరికీ,అక్షర కౌముది సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,

## పెండింగ్ బకాయిలు చెలించాలి : కార్పొరేటర్ శ్రవణ్



**అల్వాల్, సెప్టెంబర్ 15(నినాదం):** ఆశా వర్కర్ల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజ్గిరి సర్కిల్ లోని జి. హెచ్. ఎం. సి ప్రధాన కార్యాలయం లోని ప్రజావాణి కార్యక్రమంలో ఆశ వర్కర్ తో కలిపి వినతిపత్రం అందజేశారు.ముక్యంగా గత సంవత్సరం చెప్పట్టిన సమగ్ర సర్వే లో పాల్గొన్న ఆశ వర్కర్లకు ఇప్పటి వరకు 10,000/- డబ్బు చెల్లించకపోవడం పై తీవ్ర నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది.వెంటనే వారికీ బకాయిలు చెల్లించాలని డిప్యూటీ కమీషనర్ జాకియ సుల్తానాని మరియు ఎలక్షన్స్ సెల్ అడిషనల్ కమీషనర్ మగతయారు ను కోరగా, అందరి వివరాలు అధికారులు తీసుకోవడం జరిగింది. డివిజన్ పరిధిలో పలు ప్రదేశాలు పార్కుల క్రింద అభివృధి చెయ్యాలని కోరామని కానీ టౌన్ ప్లానింగ్ వారి సహకారం లేకపోవడం వల్ల అభివృధి పనులు ఆగిపోయాయని అన్నారు. వెంటనే సంబంధిత శాఖలకు కావాల్సిన అనుమతులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ వారిని కోరారు.ఈ కార్యక్రమం లో సంజీవ్, సంతోష్, ఆశ వర్కర్లు హేమలత,వసంత, జయశ్రీ, సుల్తానా, లక్ష్మి మరియు పెద్ద ఎత్తున ప్రజలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం)
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖా స్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవం తంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధి కారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ, 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దర ఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభా గాల వారీగా పెం డింగ్లో ఉన్న దరఖా స్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖా స్తులు పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖా స్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరిం చిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు.

**ఉల్లాస్ నమోదులో ముందు వరుసలో కరీంనగర్**
నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగా జిల్లాలో 32వేల 777 మంది నమోదు లక్ష్యం నిర్ణయించగా 69 వేలా 958 మందిని ఈ కార్యక్రమంలో చేర్పించి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు, స్వయం సహాయక సంఘాల్లో బాలికలు, వయోవృద్ధులు, దివ్యాంగులను చేర్పిం చడం వంటి కార్యక్రమాల్లోనూ జిల్లా ముందు వరుసలో ఉంది. హైదరాబాద్ తర్వాత స్థానంలో కరీంనగర్ ఉంది. దీంతో సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందిం చారు. ఈనెల 17 నుండి వచ్చే నెల 2 వరకు జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూల న సంస్థ, స్వచ్ఛభారత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**ప్రజావాణి"కి 387 దరఖాస్తులు**
ప్రజావాణి"లో భాగంగా కలెక్టరేట్ ఆడిటో రియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 387 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారు లకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తు లను సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాపంగా మారిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు

## రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం

## మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం)
తెలంగాణలో ఇంజనీరింగ్, డిగ్రీ ,ఫార్మసీ, జూనియర్ కాలేజీలకు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి ఒక్క రూపాయి ఫీజ్ రీయింబర్స్మెంట్ చెల్లించ లేదని, విద్యార్థుల పాలిట బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు శాపంగా మారాయని మల్కాజ్గిరి ఎంపీ హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ చెల్లిస్తుందని, తెలంగాణలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశం లో ఉన్న విద్యార్థులకు విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చాలా నష్టం చేస్తుందని మండిపడ్డారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బీసీ విద్యార్థులకు వంద శాతం ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇస్తా అని హామీ ఇచ్చి పాత విధం గా కూడా ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించవలసిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో భారీ సంఖ్య లో ప్రభుత్వ కాలేజీలు మూత బడ్డాయని, ప్రైవేట్ కాలేజీలకు డబ్బులు చెల్లించకపోవడం తో జీతాలు లేక అవస్థలు పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వార్తలు పతాక శీర్షికల్లో వస్తున్నాయని మురిసి పోతున్నాడు కానీ ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. నా రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని నేను చూడ లేదన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించక పోతే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రానికి కావాల్సిన యూరియా ను ఒక సంవత్సరం ముందు స్టాక్ పెట్టుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రానికి యూరియా కొరత ఏర్పడుతుందని పేర్కొన్నారు. వర్షాలు విస్తారంగా పడుతున్నాయి కాబట్టి యూరియా డిమాండ్ పెరిగిందని,కేంద్ర ప్రభుత్వం మీద నెపం పెట్టకుండా ఎరువులు వచ్చే మార్గం ఆలోచించాలని హితవు పలికారు. మాటలకు, చేతలకు కాంగ్రెస్ పొంతన లేదు గారెడీలు చేసి, మీడియా ను మేనేజ్ చేయడం కాదు గ్రామాల్లో రైతుల కష్టాలు తెలుసు కోవాల న్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని నిరుద్యోగులు రోడ్డెక్కారు. ఒకటే హాల్లో ఉన్న నిరుద్యోగులు గ్రూప్ 1 కు ఎంపికైతే నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవాలని విమర్శించారు. గ్రూప్ 1 అవకతవకలు చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత నోటిఫికేషన్ ఉద్యోగులు ఇస్తున్నారు కొత్త నోటిఫికేషన్లు లేవు ఔట్ సోర్సింగ్ , గెస్ట్ లెక్చరర్ లకు గత ఎనిమిది నెలల నుండి జీతాలు లేవు. ఏం పి, ఎమ్మెల్యేలకు ఒక్క నెల జీతం రాకపోతే విలవిలలాడుతాం ఎనిమిది నెలల నుండి జీతాలు రాని చిన్న ఉద్యోగుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఒటనే ప్రభుత్వం స్పందించి విద్యార్థుల జీవితాలతోని చెలగాట మాడకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు నాయకులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ రాచపల్లి వెంకటేష్ తోపాటు పలువురు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ పెంపు కోసం వినతి



మల్యాల ,సెప్టెంబర్ 15 (నినాదం):
పెన్షన్ పెంపు, అలాగే నూతన పెన్షన్ల కొరకై సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మల్యాల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వృద్ధులకు, వితంతువులకు 2 వేల నుండి 4 వేల వరకు వికలాంగులకు 4 వేల నుండి 6 వేల వరకు పెన్షన్ ఇస్తామని మాయ మాటలు చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న మాట నిలబెట్టు కోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా పెన్షన్లు పెంచకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో ఓటమి తప్పదా అని అన్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ముప్పారపు రామస్వామి, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, నక్క రాజయ్య, గుడిసె రవి, బెజ్జంకి రవి, తడగొండ రాజు, ముప్పారపు అశోక్ ,నేరెళ్ల బుజ్జక్క, మునుగురి అజయ్, వృద్ధులు ,వితంతువులు, బీడీ కార్మికులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ




మంథని టౌన్ సెప్టెంబర్ 15 (నినాదం):
కరీంనగర్ పట్టణంలోని సాయి మహాలక్ష్మి గార్డెన్లో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మంథని కి చెందిన కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచారు. కరాటే శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ సిటోరియు షికో కాయి కరాటే ఇంటర్నేషనల్ విద్యార్థిని, విద్యార్థులు కథ - కుమ్మితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. అండర్ 14 సబ్ జూనియర్స్ విభాగంలో జడగాల మనస్వి, మారేడుకొండ రిషి, పోగుల శివసాకేత్, కే. సహస్ర బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే బొగ్గుల మనోజ్ఞ, బి. సహస్ర వెండి పతకాలను, ఎండి. ఇక్రా, మారేడుకొండ నిహారిక, జడగల సహస్ర, ఎలగందుల నిషిత్ కాంస్య పతకాలను సొంతం చేసుకున్నట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య పేర్కొన్నారు. పథకాలు సాధించిన వారిని జపాన్ షిటోరియు షికోకాయ్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా అధ్యక్షులు పి భరత్ శర్మ, తెలంగాణ అధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, ఇన్స్ట్రక్టర్స్ జడగల శివాని, నాగల్లీ రాకేష్, కావేటి శివగణేష్, మెట్టు హాసిని, కె. విష్ణు, బి. హర్షవర్ధన్, పి. గేయ శ్రీరామ్, పి. తేజ, శ్రీరాములు, పలువురు ప్రముఖులు అభినందించారు.

## అఖిల్ భాష ఆకస్మిక మృతి బాధాకరం

### ఘన నివాళులు అర్పించిన ఎంపీ ఈటల రాజేందర్



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం) :
వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ వీరాభిమాని అఖిల్ పాషా ఆదివారం గుండె పోటుతో మృతిచెందగా సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అఖిల్ పాషా మరణ వార్త తెలుసుకున్న ఈటల రాజేందర్ హుటాహుటిన హైదరాబాద్ నుండి బయలుదేరి సోమవారం చల్లూరు గ్రామానికి చేరుకున్నారు. అఖిల్ పాషా మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో నుండి నాతో పాటు ప్రయాణం చేసి నిజాయితీ గల కార్యకర్తగా నాయకుడిగా పేరు తెచ్చుకున్న అఖిల్ పాషా ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ నాయకులు మౌటం వెంకటేష్ తోపాటు పలువురు మైనార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిట్ యాప్ పై విద్యార్థులకు అవగాహన



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):
జమ్మికుంట ప్రభుత్వడిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలేడ్జి సెంటర్ విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ యాఫ్ పై ప్రిన్సిపాల్ డా. బీ.రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉద్యోగాల కోసం డీట్ యాఫ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డీట్ యాఫ్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యాల గురించి తెలుస్తుందన్నారు. డీట్ లో రిజిస్ట్రేషన్ నమోదు గురించి వివరించారు. డీట్ యాఫ్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ కేసీ కో-ఆర్డినేటర్ కె. ఉమాకిరణ్ , వైస్ - ప్రిన్సిపాల్ డా..ఓదెలు కుమార్ , డా. కె. రాజేంద్రం, డా. గణేష్ , అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యం

### -యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ ప్రారంభించిన బ్రాంచ్ మేనేజర్



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం) :
మా బ్యాంకుకు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన సేవలను అందించడమే మా లక్ష్యమని జమ్మికుంట యూనియన్ బ్యాంక్ మేనేజర్ దొరస్వామి నాయక్ తెలిపారు. సోమవారం జమ్మికుంట పట్టణంలో యూనియన్ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ ను బ్రాంచ్ మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంటలో ఇప్పటికే యూనియన్ బ్యాంకు ద్వారా వివిధ రకాల సేవలను అందిస్తున్నామని మా బ్యాంకు కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడానికి సర్వీస్ పాయింట్ ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా కస్టమర్లకు మెరుగైన సేవలను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పెంచాలి

## వికలాంగులు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):
జమ్మికుంట పట్టణంలోని వృద్ధులు, వితంతు వులకు, వికలాంగులకు చేయూత పెన్షన్ దారు లకు పెన్షన్ పెంచాలని తహసిల్దార్ కార్యాల యం కార్యాలయం వరకు వికలాంగుల సంక్షేమ సంఘం, ఎమ్మార్పీ ఆధ్వర్యంలో ర్యాలీ, డిప్యూటీ తహసిల్దార్ నీలం శ్రీనివాస్ కు వినతి పత్రం సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మాట్లాడారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 పెన్షన్ పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. సీఎంరేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికా రంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచుతామని అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేశారు . లేనియెడల రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంబాల రాజ, జమ్మికుంట మండల ఇన్చార్ కో ఇన్చార్జి మిట్టపల్లి రాజేష్ , ముత్యాల రంగయ్య , నేర్పాటి రవి , గుండ్ల నాని, సిహెచ్ వైకుంఠం, దాసరపు రవి, ఎండి సాదిక్, శారద, సమ్మయ్య, ఓదయ, రమేష్, రమేష్ ,పోచయ్య , సులోచన, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు విజయదశమి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

### -మాజీ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం):
రాబో బతకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని నగరంలో జంక్షన్లన్ని రంగురంగుల లైట్లతో అలంకరించాలని, మార్కెడ్ గ్రౌండ్లో, అంబేద్కర్ స్టేడియంలో గతంలో మాదిరిగా బతుకమ్మ, దసరా ఉత్సవాలు చేయుటకుగాను లైటింగ్ వసతి, సౌండ్ సిస్టం. రామ్ లీలా నిర్వహించుటగాను వైభవంగా ఏర్పాట్లు చేయుటకు కరీంనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఇతర మాజీ కార్పొరేటర్లతో కలిసి ప్రపోల్ దేశాయ్ కమిషనర్ ని కలిసి కోరినారు. వీరి వెంట గణేష్ ఉత్సవ సమితి రాంనగర్ ప్రతినిధులు కలిసినారు.. తదుపరి శాసనసభ్యులు మాట్లాడుతూ, కరీంనగర్ నగరంలో బతుకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునే ఆనవాయితీ కొన్ని దశాబ్దాల నుండి జరుగుతున్నది. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ల వద్ద సరైన లైటింగ్ సౌకర్యము, బతుకమ్మ ఆడే స్థలాలలో రంగురంగుల ముగ్గులు వేసి అలంకరించాలని, మానేరు రిజర్వాయర్లో బతుకమ్మ నిమజ్జనం చేసే సందర్భంలో సరియైన రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరినారు

## క్రీడా రంగానికి అల్ఫోర్స్ ఎల్లప్పుడు చేయూత




కరీంనగర్, సెప్టెంబర్ 15 (నినాదం):
విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించవలసిన అవసరం ఎంతగానో ఉందని, వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటు వంటి పోటీలలో పాల్గొనేందుకు ఉత్సాహపరచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వివిఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో కొత్తపల్లి మండల ఎస్జీఎఫ్ కార్యదర్శి గన్నె లక్ష్మణ్ కి కొత్తపల్లి మండల పరిధిలోని పలు క్రీడాకారుల సౌకర్యార్థమైన టీ షర్ట్ లను సొంత నిధులతో అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పట్ల ఆసక్తి కల్పించడం కాకుండా వాటిలో పాల్గొనేందుకు తగిన వనరులతో పాటు ఉత్సాహాన్ని అందించవలసిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేస్తూ, విద్యార్థులు వారికి ఇష్టమైనటువంటి క్రీడను ఎంపిక చేసుకొని అందులో నైపుణ్యం పొంది ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం సైతం క్రీడా రంగానికి చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రోత్సాహాన్ని దృష్టి లో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యాసంస్థలు సైతం క్రీడాకారులకు చేయూత నివ్వడానికై ఎల్లప్పుడూ సంసిద్ధతతో ఉంటుందని గుర్తు చేస్తూ వారి సౌకర్యార్థమై దానన్న రోజుల్లో వివిధ పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్న కొత్తపల్లి మండల పరిధిలోని విద్యార్థుల సౌకర్యార్థమై టీ షర్టులను బహూకరించడం జరిగినదని హర్షం వ్యక్తం చేశారు. క్రీడారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ విద్యా సంస్థలు ఎల్లప్పుడు ముందంజలో ఉంటాయని అభివృద్ధికి చేసే ప్రయత్నం చాలా విశిష్టమైనది గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు అల్ఫోర్స్ విద్యా సంస్థలు అందిస్తున్న ప్రోత్సాహాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకున్నట్లయితే వారికి వివిధ స్థాయిలో ఉపాధి అవకాశాలు చాలా మెండుగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




జమ్మికుంట, సెప్టెంబర్ 15 (నినాదం):
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న వికాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి శెట్టి అఖిలాండం నూక సంధ్యారాణి కోశాధికారి దోమ కుంట్ల జ్యోతి మాట్లాడుతూ, నవభారత నిర్మాతలు ఇంజనీర్లు అని మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న వికాస్ ను సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



జమ్మికుంట, సెప్టెం బర్ 15 (నినాదం):
హుజురాబాద్ మండ లం, చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాల యంలో జయన్న ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో దాదాపు 250 మందికి పైగా ప్రజలు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు. ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు అందించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, వారు చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని శ్రీమతి సరిత వివరించారు.

## భక్తుల రక్షణకు పోలీసుశాఖ ప్రత్యేక చర్యలు



### సీసీ కెమెరాలు,క్యూలైన్ మేనేజ్మెంట్పై ప్రత్యేక దృష్టి.

### భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### ఎస్పీ మహేష్ బి. గితే

వేములవాడ, సెప్టెంబర్ 15 (నినాదం) :
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల రక్షణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఆలయంలో వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఎలాంటి అవాంఛనీ య ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతామన్నారు. ఆలయ ప్రాంగ ణం, గోపుర ద్వారాలు, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను అమర్చాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ప్రధాన రహదారుల్లో వాహనాల దారి మళ్లించడానికి ప్రణాళిక సిద్ధం చేసి అమ లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాం తాల్లో ప్రత్యేక సిబ్బంది నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రి రెడ్డి, జిల్లా అదునపు ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో ఎల్ రమాదేవి, పట్టణ సిఐ వీర ప్రసాద్, ఆలయ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ, సెప్టెంబర్ 15 (నినాదం) :
తెలంగాణలోనే దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధానంలో భక్తులతో ఆలయం కిక్కిరిసింది. సోమవారం వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయాన్నే ధర్మ గుండంలో స్నానాలా చరించిన భక్తులు ప్రత్యేక దర్శనంలో కోడె టిక్కెట్లు తీసుకొని ముందుగా కోడె మొక్కు చెల్లించి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ అధికారులు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాజన్న దర్శనం అనంతరం భక్తులు బద్దిపోచమ్మకు, భీమేశ్వరాలయంలో ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో రమాదేవి ఎప్పటిక ప్పుడు ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భీమేశ్వరాల యం, విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేదం పాఠశాల ప్రాంతాల్లో నూతనంగా జరుగుతున్నా పనులను ఆమె పరిశీలించారు.

**ఇంజనీర్లను సత్కరించిన ఆలయ ఎల్. ఈవో రమాదేవి**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ ఉద్యోగులను ఆలయ ఈవో రమాదేవి శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా ఆలయంలో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ ప్రతినిధులను ఆమె ఈ సందర్భంగా సత్కరించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఇంజనీర్ అధికారులు, ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు



కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం):
భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పంచాయతీరాజ్ కరీంనగర్ డిఈఈ,ఈసరీ జనార్దన్, పంచాయతీ రాజ్ మెట్టుపల్లి డీఈఈ బండ రమణారెడ్డి, మానకొండూర్ డీఈఈ కర్నె రవి ప్రసాద్, పంచాయతీరాజ్ రిటైర్డ్ డీఈఈ బొమ్మరాతి వెంకన్న, ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డి, లను ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా బొమ్మకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బట్టు రాజేందర్, క్లబ్ చాటర్ ప్రెసిడెంట్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు పురుమల్ల శ్రీనివాస్, చింతల కిషన్ పటేల్, కామిరెడ్డి నరసింహారెడ్డి, మాసినేని చక్రధర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మనస్థాపంతో వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు





**మహాదేవపూర్. సెప్టెంబర్ 15 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్య క్షేత్రమైన కాళేశ్వరం లో మనస్థాపానికి గురైన యువకుడు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎక్కి హాల్చల్ చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.కాళేశ్వరం గ్రామనికి చెందిన రాకేష్ అనే తీర్థ పురోహితుడు గోదావరీ వద్ద గత కొంతకాలంగా శార్థ కర్మ పూజలుచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గోదావరీ వద్ద రాకేష్ శ్రాద్ద కర్మ పూజలు చేసేందుకు అక్కడి బ్రాహ్మణ సంఘం నిరాకరించటంతో మనస్థాపనికి గురైన ఆయన పిట్రోల్ బాటిల్ పట్టుకొని వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని నిరసన తెలిపాడు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బ్రాహ్మణ సంఘం సభ్యుల తో మాట్లాడి అతన్ని గోదావరీ వద్ద శ్రాద్దకర్మ లు యధావిధిగా చేసుకొనుటకు అనుమతించడం తో అతను వాటర్ ట్యాంక్ పై నుండి కిందకు దిగి రావటంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్య మంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణికి మొత్తం 40 ఫిర్యాదులు వచ్చాయని, ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల రాస్తారోకో



**ఎల్కతుర్తి. సెప్టెంబర్15(నినాదం):** యూరియా అందించాలంటూ, మండల రైతులు కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. శనివారం తమకు బస్తాల కోసం టోకెన్లు ఇచ్చి, సోమవారం బస్తాలు ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో, ఆగ్రహం చెందిన రైతులు ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. సిఐ పులి రమేష్ రైతులకు నచ్చజెప్పి యూరియా బస్తాలు రాగానే పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన మించుకున్నారు.

## హిందీతో దేశం తిరగవచ్చు

### ఎంఈఓ ప్రకాష్ బాబు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 15, (నినాదం):** హిందీ వస్తే దేశం తిరిగి రావచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎంఈఓ ప్రకాష్ బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో హిందీ దివస్ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హిందీ భాష వస్తే దేశం నలుమూలల తిరిగి రావచ్చని, దేశంలో హిందీ చాలా ముఖ్యమైనదని ఆయన అన్నారు. హిందీ భాష ప్రాధాన్యత, దేశభాషగా పరిణామం చెందిన విధానాన్ని విద్యార్థులు కవితలు, పాటలు, వ్యాఖ్యానాలు, నాటికలు, నృత్య రూపకలతో చేసి చూపించారు. ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజయ్య, రమేష్, అనిల్, లచ్చయ్య, సమ్మయ్య, అనిత పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం):** కేరళ రాష్ట్రం కులమావు ట్రెక్కింగ్ క్యాంపులో బి ఎస్ సి మూడో సంవత్సరం చదువుతున్న కళాశాలకు చెందిన ఎన్ సి సి విద్యార్థిని వర్కాల సుష్మ, రాష్ట్రస్థాయి 5కె రెడ్ రన్ పోటీలలో గెలుపొందిన బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి చిన్నపంగు మదన్ ను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేషులు అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తూ జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ స్థలం కోసం సర్వే చేయండి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు కావాల్సిన స్థలం కోసం సమగ్ర సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టర్ తన చాంబర్ లో పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటు విషయంపై డీఎఫ్ఓ ప్రసాద్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి మండలం పెద్దగూడెం తండాకు విద్యుత్ సరఫరా కోసం లైన్ ఏర్పాటు చేసేందుకు ఎంత మేర స్థలం అవసరం అవుతుందని విద్యుత్ అధికారులను ఆరా తీశారు. లైన్ వెళ్లే మార్గంలో అటవీ స్థలం ఎంత ఉంది, ఇతర భూమి ఎంత మేర ఉంటుందని తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి రెవిన్యూ, అటవీ అధికారులు సంయుక్తంగా సమగ్ర సర్వే చేయాలని ఆదేశించారు.సర్వే అనంతరం కావలసిన స్థలానికి సంబంధించి లొకేషన్ మ్యాప్, నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అయితే లైను ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ అధికారులు అవసరం మేరకే ఒక పద్ధతి ప్రకారం కొమ్మలను తొలగించాలని కలెక్టర్ సూచించారు. కొమ్మలను తొలగించే ముందు అటవీ అధికారులకు సమాచారం అందించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖర్, ఇ-సెక్షన్ సూపరింటెండెంట్ సునీత, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**మునుగోడు సెప్టెంబర్ 15 (నినాదం):** మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని, రామకృష్ణాపురంలో, క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ సిసిహెచ్ 369 బిజీ-2 ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు బండారు కృష్ణ పత్తి చేనులో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, టీ బీ ఎం రమేష్, పిఓ నాగార్జున్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, క్రిస్టల్ కంపెనీ సి సి హెచ్ 369 బిజీ-2 పత్తి గింజలు వాడడం వలన అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. ఈ సదస్సుకు 250 మంది పైగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మునుగోడు డిస్ట్రిబ్యూటర్, రైతు మిత్ర ప్రొఫెసర్ యుగంధర్, రైతులు బండార్ ప్రసాద్, పంతంగి వెంకన్న, నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలు... ఎట్టకేలకు చెక్‌పెట్టిన పోలీసులు...

### నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

### 5.9 తులాల బంగారు ఆభరణాలు, 18 తులాల వెండి ఆభరణాలు, మూడు వేల నగదు, స్మార్ట్ మొబైల్ ఫోన్ స్వాధీనం

### వివరాలు వెల్లడించిన కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



**కోదాడ, సెప్టెంబర్ 15(నినాదం):** ఎట్టకేలకు అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని వరుస దొంగతనాల కేసును అనంతగిరి పోలీసులు చేదించారు. గ్రామంలోని చివరి ఇండ్లనే టార్గెట్ చేసుకొని దొంగతనాన్ని పాల్పడిన నిందితుడిని పట్టుకొని అదుపులోకి తీసుకొని సోమవారం కోదాడ రూరల్ సిఐ కార్యాలయంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఖానాపురం గ్రామానికి చెందిన బండ్ల భాస్కర్ 2020 వ సంవత్సరం నుండి ఖానాపురం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నాడని ఖాళీ సమయాలలో సుతారి మేస్త్రిగా పనిచేసేవాడు. 18 నెలల క్రితం తన తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోవడంతో వారి హస్పటల్ ఖర్చు, చనిపోయిన తర్వాత దినఖర్చులకు సుమారు 8 లక్షల వరకు అప్పు చేయడం, కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా ఇబ్బందికరంగా మారడంతో గ్రామంలోని తాళం వేసి ఉన్న ఇండ్లను దొంగతనం చేసినట్లుగా తెలిపారు. 18 నెల క్రితం అదే గ్రామానికి చెందిన పిడమర్తి సుశీల ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి కుట్టు మిషన్ బాక్స్ నందు ఉన్న తాళాలను తీసుకొని ఇంట్లో ఉన్నటువంటి బంగారం వెండిని దొంగలించి యధావిధిగా ఎవరికి అనుమానం రాకుండా తిరిగి తాళం వేసి వెళ్లిపోయినట్లుగా తెలిపారు. తదుపరి సంవత్సరం మార్చి నెలలో తొర్రికొండ కృష్ణకుమారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో, పక్కనే ఉన్న కొంగల గంగ ఇంట్లో మధ్యాహ్నం సమయంలో వెళ్లి దొంగతనాలు చేసినట్లుగా తెలిపారు. తదుపరి చివరిసారిగా ఆగస్టు నెల మొదటి వారంలో అదే గ్రామానికి చెందిన తన తోటి గ్రామపంచాయతీ సిబ్బంది గుండ్లపల్లి ఏడుకొండలు ఇంట్లోకి వెళ్లి బీరవాలో ఉన్నటువంటి బంగారు ఆభరణాలను దొంగిలించినట్లుగా డీఎస్పీ తెలిపారు .దొంగతనం చేసిన బంగారు ఆభరణాలలో కొంత బంగారాన్ని కోదాడ పట్టణంలోని ఎస్ బి పి సి గోల్డ్ ఫైనాన్స్ నందు పెట్టి డబ్బులు తీసుకువచ్చి తన సొంత ఖర్చులకు వాడుకున్నట్లుగా తెలిపారు .తన వద్ద ఉంచుకున్న మిగిలిన దొంగ బంగారాన్ని ఈనెల 15వ తారీకు ఉదయం తాకట్టు పెట్టేందుకు కోదాడకు వెళుతున్న క్రమంలో ఖానాపురం గ్రామంలో గల రామాలయం వద్ద నిలబడి ఉండగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్ వారికి అనుమానం వచ్చి పట్టుకొని విచారణ చేయగా నేరాలను ఒప్పుకున్నట్లుగా తెలిపారు నిందితుడు భాస్కర వద్ద నుండి 30.94 గ్రాముల బంగారు ఆభరణాలను 180.06 వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. తదనంతరం నిందితుడు గతంలో కుదవ పెట్టిన ఎస్బిఐ గోల్డ్ ఫైనాన్స్ నుండి 28.21 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొంగల గంగా ఇంట్లో దొంగతనం చేసిన 3 వేల రూపాయల నగదు మినహా నాలుగు ఇండ్లలో దొంగతనాలకు గురైన మొత్తం 59.15 గ్రాముల బంగారు ఆభరణాలు 180.06 వెండి ఆభరణాలను, స్మార్ట్ మొబైల్ ఫోన్ ను స్వాధీన పరుచుకున్నామని వీటి విలువ సుమారు 6,18,000 రూపాయలు ఉంటుందని తెలిపారు. నేరస్తుడైన భాస్కర్ ను రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు. కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలోఅనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ సిబ్బంది రామారావు, నిరంజన్, ఏడుకొండలు ,నరసింహారావు , చాకచక్యంగా వ్యవహరిచినట్లుగా తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రోత్సవాలు జరుపుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం):** భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని 22వ వార్డు అధ్యక్షుడు గోనె అశోక్ అన్నారు. సోమవారం 1 వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ఆంజనేయులు, జనార్దన్, సైదులు, సందీప్, భాను, ఉదయ్, మహేష్ ,విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ, సెప్టెంబర్ 15(నినాదం):** కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని, అభివృద్ధికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంతోపాటు రూరల్ మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. కోదాడ మండలంలోని గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డి ఎం ఎఫ్ టి నిధులు 20 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఎంఎఫ్టీ నిధులు 20 లక్షల రూపాయలతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ ను సైతం ప్రారంభించారు. అనంతరం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల పరిషత్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్,మున్సిపల్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విడివిడిగా నియోజక వర్గ పరిధిలో జరుగుతున్న అభివృధి పనులు & సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్షించారు. నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఎమ్మెల్యే పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ , ఆర్డీవో సూర్యనారాయణ, గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహశీల్దార్ వాజిద్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సన్నద్ధం కావాలి

### రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం):** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోరల్ ఆఫీసర్ సి. సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓ, తహశీల్దార్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించి సూచనలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించే ముందు ప్రీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసుకోవాల్సి ఉంటుందని, ప్రధాన ఎన్నికల కమిషన్ నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఎస్.ఐ.ఆర్. నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇందుకోసం ముందుగా బూత్ లెవల్ ఆఫీసర్లు, సూపర్వైజర్ లు, ఈ.ఆర్.ఒ లు, ఎ.ఈ ఆర్.ఒ ల పోస్టులు ఖాళీ లేకుండా భర్తీ చేసుకోవాలని సూచించారు.ఇంతకుముందు 2002లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరిగిందని, 2002 ఎస్.ఐ.ఆర్. డాటా ను 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ డేటాతో మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు.2002లో ఉన్న జిల్లా, నియోజకవర్గాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామాలు, పోలింగ్ స్టేషన్ వారిగా మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి పెట్టుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.ప్రస్తుత పార్ట్ నెంబర్, పార్ట్ పేరు 2002 లో ఏ పార్ట్ నెంబరు, పేరుతో ఉందో డేటా తయారు చేసుకుంటామని, అదేవిధంగా 40 సంవత్సరాలు దాటిన ఓటర్ల వివరాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, సెక్షన్ సూపరిండెంట్ మదన్ మోహన్ తదితరులు వి.సి లో పాల్గొన్నారు.

## వికలాంగులకు రూ.6వేల పింఛన్ ఇవ్వాలి



**ఎల్కతుర్తి.సెప్టెంబర్15(నినాదం):** వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా 6000 చెల్లించాలని, మందకృష్ణ మాదిగ MRPS వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుని పిలుపుమేరకు,రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ ఆఫీసులు ముట్టడి లో భాగంగా, సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎలుకతుర్తి మండల అధ్యక్షుడు అడ్డూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో, మండల వికలాంగులు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మెనుఫెస్టోలో పెట్టిన విధంగా వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు వృద్ధులకు ఆసరా వితంతువుల పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ , తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేశారు. అనంతరం తాసిల్దార్ ప్రసాదరావు కు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు, వికలాంగులు , వృద్ధులు పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## పేదోడి భూమి ఆక్రమణకు గురి

### అధికారులు చొరవ తీసుకుని న్యాయం చేయాలి

### ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రామ్మూర్తి నాయక్



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 15(నినాదం):** గిరిజనుడు అంగోత్ రాములు భూమిని ఆక్రమించిన మహబూబాద్ మండలం మాదాపురం గ్రామానికి చెందిన నూకల రేణుక వారి అనుచరులపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి, నంగారభేరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రామ్మూర్తి నాయక్ పాల్గొని వారు మాట్లాడుతూ తూర్పు తాండకు చెందిన అంగోత్ రాములు కు అయ్యగారి పల్లి నుండి మాదాపురం కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన సర్వే నెంబర్ 131,132 లో మూడు ఎకరాల 20 గుంటల భూమి ఉంది.మహబూబాద్ మండలం మాదాపురం గ్రామానికి చెందిన నూకల రేణుక,భూమి యజమాని రాములకు తెలియకుండానే తెలంగాణ ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన సాదా బైనమాలో తన పేరే పట్టా ఎక్కించుకోవడం జరిగిందన్నారు. అంగోత్ రాములు కు కొడుకుల లేకపోవడంతో,ఇద్దరు కూతుర్లు మాత్రమే ఉన్నారు.అదే అదునుగా భావించిన నూకల రేణుక గిరిజనుడి భూమిని ఆక్రమించుకుందన్నారు. గతంలో కురివి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు కూడా పట్టించుకోలేదన్నారు.1985 నుండి ఇప్పటి వరకు పహానిలు, సంబంధిత డాక్యుమెంట్లు అన్నీ ఉన్నాయని కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని బాధితులకు భూమి ఇప్పించాలని ఎల్ హెచ్ పి ఎస్,నంగార భేరి సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ నాయక్, బానోత్ మమతా నాయక్,నరేష్ నాయక్,వీరన్న నాయక్,శివ నాయక్,ధర్మానాయక్,బోడ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయాలంటూ రోడ్డెక్కిన రైతులు



**కోదాడ, సెప్టెంబర్ 15(నినాదం):** కోదాడ నియోజకవర్గం మోతే మండల పరిధిలోని మావిళ్ళ గూడెం వద్ద యూరియా సరఫరా చేయాలని నినాదాలు చేస్తూ సూర్యాపేట.. ఖమ్మం జాతీయ రహదారిపై మండలంలోని 10 గ్రామాల రైతులు సోమవారం ధర్నాకు దిగారు. యూరియా సరఫరా చేసే దాకా ఆందోళన విరమించమంటూ నినాదాలు చేస్తూ తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నాట్లు వేసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ అవసరానికి సరిపడా యూరియా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులమంతా ఇల్లు వదిలిపెట్టి సొసైటీల వద్ద పడి కాపులు కాయాల్సిన దుస్థితి దాపరించిందన్నారు.... ఆందోళన తీవ్రతరం కావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా అందుబాటులో ఉంచుతామని రైతులకు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

## మండల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి




**నల్లబెల్లి సెప్టెంబర్ 15 (నినాదం):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్పీఎస్, ఎమ్మార్పీఎస్ చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో ఈ రోజు నల్లబెల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు, నల్లబెల్లి మండలం ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పెన్షన్‌ను 2000 రూపాయలు నుండి 4000కు తరువాత 6000 రూపాయలకు పెంచుతాం అని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు ఆ నమ్మకంతో ఓటు వేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చినా, ఇప్పటికే 22 నెలలు గడిచినా పెన్షన్ పెంపు జరగకపోవడం మోసమే అని అన్నారు. ఈ రోజు తహసీల్దారు ముప్పుకృష్ణ వినతిపత్రం అందజేసి, ఈ నెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శులకు కూడా వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్లు పెంచాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ విహెచ్పీఎస్ విజయ్ కుమార్ మాదిగ పోలేపాక అరుణ్ మామిడిపెల్లి భాస్కర్ వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరిజం..పూలేవాదం ఎప్పటికి వట్టిగా పోదు

**అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆంక్షలు పెట్టడం ఏంటి**

**బహుజనులకు రాజ్యాధికారమే అంబేద్కర్ ఆకాంక్ష**

**రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**మంథని సెప్టెంబర్ 15 (నినాదం):** అంబేద్కరిజం, పూలేవాదంలను ఎంత తొక్కి పెట్టినా నాలుగు రోజులే ఆగుతదని, ఎప్పటికైనా వట్టిగా పోదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఏఐవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్యలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిన్న మారుమూల గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఇన్ని ఆంక్షలు, ఇబ్బందులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇక్కడ 144సెక్షన్ పెట్టాలనే ఆలోచన రావచ్చా అని అన్నారు. అంబేద్కర్ పుట్టింది మొదలు దేశానికి రాజ్యాంగం అందించానా అవమానాలు తప్పలేదని, నాటి నుంచి నేటి వరకు ఆ పరంపర కొనసాగుతూనే ఉందన్నారు. దేశంలో అంబేద్కర్‌కు ఉన్న గౌరవం, గొప్పతనం గురించి తెలియాలనే విగ్రహాలు పెట్టుకోవాలన్నారు. అయితే అంబేద్కర్ అంటేనే ఒక్క ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వాడని వాళ్లకు రిజర్వేషన్‌లు తెచ్చిన నాయకుడనే అర్థం చేసుకుంటున్నారని, తరతరాలుగా వివక్షతకు గురవుతూ అంటరానివాళ్లుగా మనుషులను మనుషులుగా చూడలేని పరిస్థితుల్లో ఈ సమాజంలో వాళ్లకు సమానమైన గౌరవం దక్కాలని మొదటిసారి ఆలోచన చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆయన వివరించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానిస్తే మీ అయ్య నీచ చరిత్ర బయటపెడ్తానని ఆయన హెచ్చరించారు. పదవులు, పైసల కోసం మీ అడుగులకు మడుగులు ఒత్తేవాళ్లు మర్చిపోయినా పుట్ట లింగమ్మ బిడ్డగా తాను ఏనాడు మర్చిపోనని అన్నారు. మీ అయ్య స్పీకర్‌గా అయ్యే వరకు చిరిగిపోయిన బట్టలతో ఆర్టీసీ బస్సుల్లో వచ్చేపోయిన విషయం మాకు మాత్రమే తెలుసు అన్నారు. ఈ 20 నెలలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మా పైసలతో మా కష్టంతో మా దేవుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించుకుని ఆవిష్కరించుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటే రాత్రికి రాత్రి బందిపోటుల్లా వచ్చి విగ్రహానికి బురకతీసి దండలు వేశారని, దీనిని అవమానించాం...ఇబ్బందులు పెట్టామని అనుకుంటున్నారని, కానీ వాళ్లు గౌరవించారని, సంతోషాన్ని ఇచ్చారని అన్నారు. ఓటు వేసి బానిసవు అవుతావా ఓటు వేసుకుని రాజువు అవుతావా అన్న అంబేద్కర్ సందేశాన్ని తెలుసుకున్నవాళ్లం అవుతామన్న ఒక నమ్మకంతో ఎవరు ఎన్ని ఆటంకాలు కల్గించానా అవమానించినా నా నినాదం బహుజన వాదం..మహనీయుల వాదమని చాటి చెప్తున్నానని అన్నారు. దొంగచాటున వచ్చి మా అంబేద్కర్ విగ్రహానికి బురకలు తీశారే మీ అయ్య విగ్రహం వద్దకు పోయి బురకలు తీస్తరా అని ప్రశ్నించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అనుసరించి ఉద్యోగాలు వచ్చి ఉంటే అంబేద్కర్ విగ్రహానికి బురకతీసిన వాళ్లపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రాత్రికి రాత్రి ఎలా వచ్చి బురకతీసి దండలు వేస్తరో సీపీ, మంత్రి, సీఐ జవాబు చెప్పాలన్నారు. నియోజకవర్గంలో గంజాయి ఏరులై పారుతోందని, డ్రగ్స్ వస్తున్నాయని, అసాంఘీక కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఇవన్నీ దుద్దిళ శ్రీధర్ తమ్ముడు జోకర్ శ్రీను చేతిలో అనేక అరాచకాలు జరుగుతున్నాయని, వాటిపై దృష్టిపెట్టి ఉక్కుపాదం మోపాలని పోలీసులకు సూచించారు. ఇంకోసారి మహనీయుల విగ్రహాలకు అడ్డువస్తే దానికి మూల్యం దుద్దిళ్ల శ్రీధర్‌పై తీర్చుకుంటామని, దానికి పూర్తి కారణం దుద్దిళ్ల శ్రీధర్ అని పోలీసులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండంలో బిఆర్ఎస్ ఇచ్చిన బంద్ అట్టర్ ఫ్లాప్

**కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఈదునూరి హరిప్రసాద్**



**గోదావరిఖని సెప్టెంబర్ 15 (నినాదం):** అభివృద్ధి ని చూసి ఓర్వలేని టిఆర్ఎస్ పార్టీ ఇద్దరు బిల్లా రంగ నాయకులు ఇచ్చిన బంధు పిలుపును రామగుండం ప్రాంత ప్రజలు వ్యాపార స్తులు ముక్తకం ఠంతో తిప్పి కొట్టారు స్వచ్ఛందంగా వ్యాపారస్తులు వారి దుకాణాలను తెరుచుకొని రామగుండంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మాకు ఫోన్ చేసి మేము రామగుండం ఎమ్మెల్యే ఈ ప్రాంత ముద్దుబిడ్డ అయినా మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాటపై మాకు పూర్తి విశ్వాసం ఉన్నది ఆయన ఒక మాట అంటే ఆ మాటకు కట్టుబడి ఉండి తప్పకుండా నెరవేర్చే గుణం మేము మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ లో చిన్నప్పటి నుండి చూస్తున్నాము. మొన్న స్వయంగా వచ్చి మీ వ్యాపార సముదాయాలకు ఎలాంటి ఇబ్బంది జరగనివ్వ మీ యొక్క షాపులకు వెనకాలే ఉన్న టీఎస్ జెన్కో క్వార్టర్లను మన జిల్లా మంత్రి అయిన శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క, మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గా సహకారంతో అధికారికంగా కూల్చి వేయించి ఆ క్వార్టర్లు ఉన్న స్థలంలో మీ షాపులను వెనకాలకు జరిపించి రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేస్తాను అని స్వయంగా రామగుండం వచ్చి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట ఇవ్వడం జరిగింది . ఆయన మాట మీద మాకు నమ్మకం ఉంది అందుకే మేము ఎవరు మమ్ముల తప్పుతో పట్టించాలని చూసిన రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిన వారి మాయలో పడము అందుకు నిదర్శనంగానే ఈరోజు టిఆర్ఎస్ నాయకులు ఇచ్చిన బందును విఫలం చేస్తూ స్వచ్ఛందంగా మా వ్యాపార సముదాయాలు తెరుచుకొని వ్యాపారం కొనసాగిస్తున్నాం అని వారు కావాలంటే మేము వీడియో ద్వారా చెప్తాము మీరు రండి అని మమ్ములను ఆహ్వానించగా మేము వెళ్లి వ్యాపారస్తుల మాటలను వీడియో తీయడం జరిగింది . ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట పట్ల విశ్వాసం ఉంచి బందులు పాటించకుండా వ్యాపారాలను కొనసాగించిన రామగుండంలోని వ్యాపారస్తులందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు రామగుండం పట్టణ కాంగ్రెస్ పక్షాన తెలియజేసుకుంటున్నాము. వ్యాపారస్తుల మాటల్లోనే ఈ క్రింద వీడియోలు పెడుతున్నాం తప్పకుండా చూడండి.

## పెన్షన్ పెంచాలని తహసీల్దార్‌కు వినతి



**మంథని సెప్టెంబర్ 15 (నినాదం):** రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు కండరాల క్షీణత వారికి పెన్షన్ పెంచి ఇవ్వాలని సోమవారం మంథని తాసిల్దార్ కుమారస్వామి కి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షురాలు నరిగే మల్లేశ్వరి, మండల అధ్యక్షులు కలువల స్వాతి, కదారి శ్రావణ్, జాడ దేవేందర్, గాజుల ప్రశాంత్, బెల్లంకొండ శ్రీకాంత్‌ల అధ్వరంలో వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా వృద్ధులకు, వితంతువులకు 2000 నుండి 4 వేలు, వికలాంగులకు 4000 నుండి 6000 వేలు, కండరాల హీనతవారికి పదిహేను వేల రూపాయలు పెంచి ఇవ్వాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పెన్షన్ దారులకు అండగా నిలవాలని వారు కోరారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి స్పీడ్ లిమిట్ వెయ్యాలి



**చెన్నూర్ సెప్టెంబర్ 15,(నినాదం)** జైపూర్ 63 వ జాతీయ రహదారి పై స్పీడ్ లిమిట్ హెచ్చరిక బోర్డు లేని స్థలంలో స్పీడ్ గన్ తో దొంగ చాటున ఫోటో లు తీసి ఫైన్లు వేస్తున్నారని ట్రాఫిక్ కానిస్టేబుల్ ను నిలదీసిన పలువురు క్యాబ్ డ్రైవర్లు హెచ్చరిక బోర్డులు లేని చోట చలాన్ ఎలా వేస్తారని డ్రైవర్లు అసహనం వ్యక్తం చేశారు. హైవే పై వెంటనే స్పీడ్ లిమిట్ బోర్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వేగం తో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఇలా దొంగ చాటున కాకుండా దొరలాగా రోడ్డు పై నిలబడి సంబంధిత స్పీడ్ బోర్డులు పెట్టి ఫైన్ లు వేయాలని డ్రైవర్లు కోరుతున్నారు ట్రాఫిక్ చలాన్ల కారణంగా రెగ్యులర్ డ్రైవర్లు, టెంపరరీ డ్రైవర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని వాపోయారు సంబంధిత అధికారులు ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించి తమకు వేసిన చలాన్లను వెంటనే తొలగించాలని కోరారు.

### వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని

## ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా!



**గోదావరిఖని సెప్టెంబర్ 15 (నినాదం) :** పాలకుర్తి మండలంలో ఈరోజు వికలాంగులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి పాలకుర్తి మండల బీజేపీ పార్టీ పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేర్గు నరేష్ మద్దతు తెలియజేయడంతో పాటుగా వారితో పాటు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో ఇచ్చినటువంటి హామీలలో భాగంగా వృదు లకు వితంతువులకు పెన్షన్ పెంపు చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి హామీలను అమలు చేయకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు. వికలాంగుల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, వారి సంక్షేమం కోసం బీజేపీ పార్టీ భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు.. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, సామాజిక భద్రత, ఉపాధి అవకాశాలు, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.సబ్కా సాథ్ సబ్కా వికాస్" అన్న నినాదంతో బీజేపీ ఎల్లప్పుడూ వికలాం గుల పక్షాన నిలుస్తుంది అన్నారు. వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీజేపీ పోరాటం కొనసాగి స్తుందని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పాలకుర్తి మండల ప్రెసిడెంట్ రాజేందర్ గారు మరియు జి హెచ్ పి ఎస్ ఇన్చార్జి పూసాల శంకరయ్య, దుర్గం శంకరయ్య, మేకల మల్లయ్య చంద్రయ్య, ఎరుకలి నరసయ్య, ఆకుల సత్యవతి, బైరి లక్ష్మి, రామ్ అక్క తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు




**మంథని సెప్టెంబర్ 15 (నినాదం):** మంథని పట్టణానికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యా ర్థులు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో ప్రతి భ చాటినట్లు శిక్షకులు కావేటి సమ్మయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవలే కరీంనగర్ సాయి మహాలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన కరాటే పోటీల్లో కటా, కుమీతి విభాగా లలో అత్యంత ప్రతిభ కనబరిచి స్వర్ణం, రజతం, కాంస్యం పతకాలు సాధించారు. మనస్వి, రిషి, శివ సాకేత్, సహస్త్ర స్వర్ణ పతకాలు సాధించగా, మనోజ్ఞ, సహస్ర రజత పతకాలు, ఇక్రా, నిహారిక, సహస్ర, నిషిత్ కాంస్యం పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను జపాన్ షిటోరి యా కరాటే ఇంటర్నేషనల్ ఇండి యా అధ్యక్షుడు భరత్ శర్మ, తెలంగాణ అధ్యక్షుడు పాలకుర్తి పాపయ్య, కార్యనిర్వాహన అధ్యక్షుడు గుంటుపల్లి సమ్మయ్య, సలహాదారులు శివాని, రాకేష్, శివ గణేష్, హాసిని, విష్ణుఅభినందించారు.

## సేవా పక్వాడ'ను జయప్రదం చేయాలి

**కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):** సేవ పక్వాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సేవా పక్వాడ పెద్దపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ బిజెపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించు కొని సేవా పక్వాడ అభియాన్ లో భాగంగా సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మున్సిపా లిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ర క్తదాన శిబిరం నిర్వహించబడును. ఈ కార్యక్రమా న్ని సేవా పక్వాడ అభియాన్ పెద్దపల్లి అసెంబ్లీ క న్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ సమీక్షించెదరు. మండల,మున్సిపల్ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని ఆయన కోరారు.

### ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు

## అంగన్వాడీల ధర్నా



**మంథని టౌన్ సెప్టెంబర్ 15 (నినాదం):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు )రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీస్ ముందు మంథని అసెంబ్లీ నియోజకవర్గ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి .జ్యోతి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వల్ల ఐసిడిఎస్ సేవలందించే అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతాయని ఆమె అన్నారు. ప్రీ ప్రైమరీ ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రీ ప్రైమరీకి కేటాయించిన బడ్జెట్ నే అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించి ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని ఆమె కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా 18,000 కనీస వేతనం ప్రకటించాలని , ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని ,ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ లో స్పందించి అంగన్వాడి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. భూపాలపల్లి జిల్లా అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సత్యవాణి ,పద్మ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బి వనజారాణి,సి ఐ టి యు నాయకులు బి.గణేష్ , శ్యామల ,,ఎస్ రామలక్ష్మి, శ్రీకళ, శాలిని మంజుల అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే కేసులు... అడిగెతే కుల్చివేతలు

**బిఆర్ఎస్ పార్టీ బంద్‌ను నిర్వీర్యం చేసేందుకు వ్యాపారస్తులు బెదిరింపులు**

**కమిషన్ల కోసమే కట్టాడాలు**

**చిరువ్యాపారులకు పక్షాన మేము పోరాడుతాం అండగా ఉంటాం**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్**



**గోదావరిఖని సెప్టెంబర్ 15 (నినాదం):** రామగుండం లో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఓ నియం తలాగా వ్యవహరిస్తున్నాడు.... ఎమ్మె ల్యే చేస్తున్న పాలన హిట్లర్ పాలన తరహాలో సాగుతుందని, ప్రశ్నించి న వారిపై కేసులు పెట్టడం అడిగితే కుల్చివేతలు, కమీషన్ల కోసమే కట్టాడాల నిర్మాణాలని రామగుం డం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రా మిక ప్రాంతం లో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ నియంత నియం తృత్వ ధోరణి అద్దం పడుతుంద న్నారు. లక్ష్మీ నగర్‌లో వ్యాపార స్తులు బెదిరింపులకు గురి చేస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రామ గుండం పారిశ్రామిక ప్రాంత బంద్ ను విఫలం చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. రామగుం డం పారిశ్రామిక ప్రాంతంలో అభి వృద్ధి పేరిట చిరు వ్యాపారస్తుల దుకాణాలలో కూల్చి వేస్తూ వారి జీవితాలను రోడ్డుపై పడవేశా రని అన్నారు. కూల్చివేతలు ఎందుకు చేస్తున్నా రో, దుకాణం దారులకు ఎలాంటి ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా కుల్చివేతలు చేస్తున్నర న్నారు. రోడ్డు వెడల్పు కోసం చేపడు తున్న ప్రణా ళికలుఇక్కడి ప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రజాప్రతి నిధి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన బంద్ కు సహకరిం చవద్దని లక్ష్మీ నగర్ వ్యాపారస్తులు బందులో పాల్గొంటే మరో ఐదు సీట్లు భవనాలను తొలగిస్తామని చెప్పి బెదిరిం పులకు పాల్పడ్డారని చెప్పారు. రామగుండం లో హిట్లర్ తరహ పాలన చేస్తున్న ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజల నుంచి తిరు గుబాటు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రామగుం డం పారిశ్రామిక ప్రాంతంలోని గాంధీ నగర్ లక్ష్మినగర్ , ఎన్టీపీసీలో కుల్చి వేసినా దుకాణదారులకు నష్టపరి హారం చెల్లించాలని వారికి ప్రత్యా మ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరా డు తుందని వారికి అండగా నిలుస్తాం దన్నారు. నాయకులు గోపు అయిల య్య యాదవ్ మాజీ కార్పోరేటర్లు గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణి బాదె అంజలి నాయకులు బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆర్నన పల్లి శ్రీనివాస్ మేడి సదానందం నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి బుర్ర వెంకటేష్ వెంకటస్వామి ఇరుగురాళ్ల శ్రావన్ రాజ్‌కుమార్ చింటూ కిరన్ జీ రామారాజు తదితరులు పాల్గొన్నారు.

### ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి

**-అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి. జ్యోతి**



**మంథని సెప్టెంబర్ 15 (నినాదం):** ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని అంగన్వాడి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి .జ్యోతి అన్నారు.సోమవారం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు )రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంప్ ఆఫీస్ మందు మంథని అసెంబ్లీ నియోజకవర్గ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వల్ల ఐసిడిఎస్ సేవలందించే అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రీ ప్రైమరీకి కేటాయించిన బడ్జెట్ నే అంగన్వాడి కేంద్రాలకు కేటాయించి ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా 18,000 కనీస వేతనం ప్రకటించాలని , ఆన్లైన్ పని భారాన్ని తగ్గించాలని ,ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఫోన్ లో స్పందించి అంగన్వాడి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు సత్యవాణి ,పద్మ పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు బి వనజారాణి,సి ఐ టి యు నాయకులు బూడిద గణేష్ ,శ్యామల ,ఎస్ రామలక్ష్మి, శ్రీకళ, శాలిని మంజుల అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు**

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే వేడుకలు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15(నినాదం):** విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం అని సుల్తా నాబాద్ లయన్స్ క్లబ్ అధ్య క్షుడు జూపల్లి తిరు మల్ రావు అన్నారు.ఇంజనీరింగ్ రంగంలో చెరగ ని ముద్రవేశారని కొనియాడారు. సోమవారం సు ల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జూపల్లి తి రుమలరావు ఆధ్వర్యంలోభారతదేశపు గొప్ప ఇం జనీర్, మేధావి , ప్రముఖ అధికారి, మైసూరు ప్ర ముఖ దివాన్ అయిన భారత రత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని పం చాయతీ రాజ్ పత్తిపాక సచిన్,పొట్ట మోహన్ ఇం జనీర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈరోజు ఇంజనీరింగ్ డే దే శ మొత్తం నిర్వహించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వలస నీలయ్య,జూలూరి అశోక్,మాజీ ఎంపీటీసీ దీకొం డభూమేష్ కుమార్ పాల్గొన్నారు.

## బస్టాండ్‌కు ఎదురుగా రోడ్డుపైనే వాహనాల పార్కింగ్






**బస్సులు తిరగక ఆర్టీసీ డ్రైవర్ల తిప్పలు**

**రోడ్డుపైన వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్**

**మంథని టౌన్ సెప్టెంబర్ 15 (నినాదం):** మంథనిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బస్టాండ్ కు ఎదురుగా ఉన్న హెూటల్లు, వ్యాపార సముదాయాల ముందు తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెటంకల సురేష్ ఆరోపించారు. బస్టాండు నుండి బయటకు వెళ్లే ఆర్టీసీ బస్సులు మూలమలుపు తిరిగే క్రమం లో ఆర్టీసీ డ్రైవర్లకు నరకం కనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు..అడ్డగోలుగా రోడ్డు పైనే టూవీలర్ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తడమే కాకుండా రోడ్డుపై వెళ్లే వాహనదా రులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నట్లు ఆయన తెలిపారు. హెూటల్లకు, దుకాణాలకు వచ్చే వారు వాహనాలను రోడ్డు మీదనే పార్కు చేసి వెళ్లడం వలన నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న కూడా సదరు హెూటల్ యాజమాన్యం కానీ, ట్రాఫిక్ పోలీసులు గాని, సంబంధిత పోలీస్ లు గానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వాహనదారులు, పాదాచా రులు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు లేదా సంబంధిత పోలీస్ శాఖ చొరవ తీసుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బస్టాండ్ కు ఎదురుగా ఉన్న హెూటల్లు దుకాణాల ముందు రోడ్డుపైన వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తం రావు వర్ధంతి వేడుకలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15(నినాదం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణం లో సోమవారం దివంగత శాసన సభ్యులు ప్రజా బంధు పాల్వాయి పురు షోత్తం రావు 26వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. దివంగత ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తమరావు చిత్రపటానికి ఆయన తనయుడు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, కొవ్వొత్తి వెలిగించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా స్మారక కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వా యి హరీష్ బాబు మరియు కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవే ఉచ్వాస నిశ్వాసలుగా జీవించి, ప్రజాసేవలోనే ప్రాణ త్యాగం చేసిన త్యాగమూర్తి, ప్రజాబంధు పాల్వాయి పురుషోత్తరావు అన్నారు. దివంగత నేతకు పూలమాలలతో నివాళులర్పించారు. పలువురు నాయకులు అభిమానులు దివంగత ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

## ప్రజాసంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్



**మంథని సెప్టెంబర్ 15( నినాదం):** ముందస్తు అరెస్టులతో ప్రజా సంఘాల నాయకులను ప్రభు త్వాలను ప్రశ్నించకుండా ఆపలేరని ఎన్ని అరెస్టులు జరిగిన ప్రజా సమస్యలపై ప్రజా సంఘాలుగా నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటామని సిఐటి యు జిల్లా నాయకులు బుడి ద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, రాజు కుమార్, సురేష్ ,లింగయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకై ఎల్లప్పుడూ శాంతియుత పోరాటాలకు సిద్ధంగా ఉంటామని ప్రతి ప్రజా సమస్య పైన ప్రశ్నిస్తూనే ఉంటాం ప్రజా సంఘాల నాయకులుగా ముందుకు వెళుతూనే ఉంటామని వారన్నారు.


# ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచాలి

**పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**పరిశుభ్రత నాణ్యతపై దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు**

**సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 15 (నినాదం):** పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించినప్పుడే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ అన్నారు. సోమవారం తూడుకుర్తిలోని పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, ప్రతీ ఒక్కరూ సమయానికి హాజరై, బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. పల్లె దవాఖానలో అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను, వాటి కాలపరిమితిని పరిశీలించారు. రోగులకు సరైన సమయంలో అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకూడదని, వాటిని వెంటనే తొలగించి సురక్షితంగా పారవేయాలని సూచించారు. అవసరమైన మందుల స్టాక్‌ను ముందుగానే సకాలంలో రీప్లేస్ చేయాలని, మందుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూడా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనిఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగుల సమస్యలు గురించి నేరుగా రోగులతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ఒక షుగర్ వ్యాధిగ్రస్తుడితో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ షుగర్ వ్యాధి నియంత్రణలో ఉండాలంటే వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా ఆహారపు అలవాట్లలో మార్పులు చేయాలి. ప్రతిరోజూ ఎక్కువగా వరి అన్నం తీసుకోవడం మానేసి, జొన్న, రాగి వంటి ధాన్యాలతో చేసిన రొట్టెలను ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి శరీరానికి పౌష్టికాహారాన్ని అందిస్తాయి. అలాగే వైద్యులు ఇచ్చే మందులను, సూచనలను క్రమం తప్పకుండా పాటించాలి" అని సలహా ఇచ్చారు. ఆసుపత్రి ప్రాంగణం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగులు చికిత్స కోసం వచ్చే సమయంలో శుభ్రమైన వాతావరణం ఉండటం చాలా ముఖ్యమని, పరిశుభ్రతతో పాటు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తేనే ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్‌లో చేరిక

**కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డి చ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పైడిపల్లి నరసయ్య బర్దిపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే పైడిపల్లి నరసయ్యకు కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు పైడి నర్సయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాల ఆకర్షితులై బీజేపీ, టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కొరకు ప్రతిఒక్కకార్యకర్త పనిచేయాలని అన్నారు.

కార్య కర్తలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా కలిసి చెప్పాలని సూచించారు. తరుణ్ కుమార్, యశ్వంత్,సంజీవ్ గౌడ్,అనంత్, సాయి కుమార్, అభిలాష్, మహమ్మద్ అయాన్, మహమ్మద్ అఫ్రీన్‌లు కాంగ్రెస్ పార్టీ చేరినారు. కార్యక్రమంలో డిచ్పల్లి మండల యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్, మాజీసర్పంచ్ ఈగ నారాయణ రెడ్డి,మాజీ ఎంపిటిసీ సాయిలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పాల్గొన్నారు.

# ఆవిష్కరణలు.. సేవా కార్యకలాపాల్లో అద్భుతమైన పురోగతి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**నల్లగొండ ప్రతినిధి,సెప్టెంబర్15 (నినాదం):** విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు ,నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠతకోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. సోమ వారం ఆయననల్గొండ జిల్లా,నార్కెట్‌పల్లి మండలంలో ఉన్న మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. తొలత ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. గవర్నర్‌కు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 4గవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22మందికి పీహెచ్‌డి అవార్డులను, 57మందికి గోల్డ్ మెడల్స్‌ను ప్రధానం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యారంగం, పరిశోధన, ఆవిష్కరణలు, సేవా కార్యకలాపాలలో అద్భుతమైనపురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువమంది విద్యార్థులను ఆకర్షి స్తున్నదని అన్నారు. చాలామంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదు ర్కొంటున్నారని అయినప్పటికీ, విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు.

అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక, విజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావ రణాన్ని పెంపొందించడంపై మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని, గ్రామీణ యువతను ఉద్ధరించడంలో సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. దశాబ్దానికి పైగా, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాల యాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. న్యాక్ అక్రిడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ము ఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య, ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా: "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు." ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధ నలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలన్నారు. ప్రతివిద్యార్థి చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకు లపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, హాజరయ్యారు

## మసక చీకట్లో మండల కేంద్రం

**వీధిదీపాలు లేక అంధకారమయం**





**గుండాల, సెప్టెంబర్ 15 (నినాదం):** మండల కేంద్రంలో వీధుల వెంట విద్యుత్ ద్వీపాలు లేక వీధులంతా అంధకారంలో మగ్గుతున్నాయి. వీధి ద్వీపాలు లేక రోడ్లన్నీ అంధకారమయంగా ఉన్నందున అసలే వర్షాకాలం కావడంతో విషపూరిత కీటకాలతో ప్రమాదం పొంచి ఉందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతు న్నారు. పాదచారులు చీకట్లో నడుస్తూ రోడ్లపై ఎక్కడ గుంతలు, బురద ఉందో కనపడక ప్రమాదాల బారిన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సర్పంచి పదవి కాలం ముగియడంతో గ్రామపంచాయతీల పాలనను ప్రత్యేక అధికారు లకు ఇవ్వడం ఒకవైపు, మరోవైపు గ్రామపంచాయతీలకు నిధులను సమయానికి విడుదల చేయకపోవడంతో గ్రామాలన్నీ వీధి ద్వీపాలు లేక, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడంతో అభివృద్ధి మాట దేవుడెరుగు కనీసం గ్రామాలకు ఇంతకుముందున్న సౌకర్యాలు కూడా కనుమరుగయ్యాయి. మండల కేంద్రం పరిస్థితే ఇలా ఉంటే చుట్టు పక్కల గ్రామాల స్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇకనైనా గ్రామపంచా యతీ ప్రత్యేక అధికారి వెంటనే స్పందించి వీధి ద్వీపాలను అమర్చే విధంగా చర్యలు చేపట్టాలని మండల కేంద్రంలోని ప్రజలు కోరుతున్నారు.

# మెడికల్ విద్యార్థుల రవాణా కష్టాలకు చెల్లు

**మెడికల్ కాలేజీకి బస్సును అందజేసిన కేంద్ర మంత్రి**

**కేంద్ర మంత్రి చొరవతో కష్టాలు గట్టెక్కాయంటున్న విద్యార్థులు**

**మెడికల్ కాలేజీకి జనరేటర్, ఆర్వో ప్లాంట్లతోపాటు కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ**



**కరీంనగర్, సెప్టెంబర్ 15(నినాదం):** కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులు రవాణా కష్టాలు తొలిగిపోయాయి. విద్యార్థుల కష్టాలను తొలగించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. విద్యార్థుల రవాణాకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు బస్సును అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల తోపాటు దాతలనుండి సేకరించిన నిధులతో బస్సును ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు. ఈ రోజు కరీంనగర్ ఎంపీకార్యాలయం వద్ద మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో నూతన బస్సుకు కొబ్బరికాయ కొట్టి పూజలునిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఆబస్సులో కేంద్రమంత్రి కొద్ది దూరం ప్రయాణించారు.

వాస్తవానికి కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీని నిర్వహిస్తున్న సంగతి తెలి సిందే. అయితే మెడికల్ కాలేజీ విద్యార్థులుండే హాస్టళ్లు మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నాయి. బాలికలకు తీగల గుట్టపల్లిలో, బాలురకు సీతారాంపూర్, దుర్శమ్మగడ్డలో హాస్టళ్లు ఉండటంతో అక్కడినుండిమెడికల్ కాలేజీకి వచ్చేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి ఇదే విషయంపై మొరపెట్టుకున్నారు. తప్పనిసరిగా మీఇబ్బందులను తీరుస్తానని హామీ ఇచ్చిన బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారం... ఈ రోజు ఎంపీ లాడ్స్ తోపాటు దాతల సహకారంతో నూతన బస్సును మెడికల్ కాలేజీకి అందజేశారు. మెడికల్ కళాశాలలో ఉన్న ఇబ్బందులను స్వయంగా కేంద్ర మంత్రి సంజయ్ విద్యార్థుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య ఉందని పేర్కొనగా కాలేజీ, హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని చెప్పగా... ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆ బాధ్యత తాను తీసుకుంటానని, త్వరలోనే ఆర్వోప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కరెంట్ లేనప్పుడు మెడికల్ కాలేజీచీకట్లో మగుతోందని, ఇబ్బంది అవుతోందని విద్యార్థుల పేర్కొనగా అతిత్వరలోనే జనరేటర్ కొనుగోలు చేసి అందజేస్తానని ప్రకటించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్వహణను నెలరోజుల్లో మరో మంచి భవనంలోకి మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని,అందుకు అవసర మయ్యే వ్యయాన్ని తాను భరిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. బండి సంజయ్ ఉదారతను మెడికల్ కాలేజీ విద్యార్థులు, అధ్యాప కులు ప్రశం సిస్తున్నారు. తాము పడు తున్న కష్టాలను గుర్తించి సాయం చేసేందుకు ముందుకు వచ్చిన కేంద్ర మంత్రికి మెడికల్ కళా శాల విద్యార్థులు క్రుతజతలు తెలియజేశారు.

# సంస్కారం లేని వార్తలు ప్రచారం

**జగపతి బాబు టాక్‌షోలో నటి మీనా ఆవేదన**



చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి వచ్చిన మీనా అగ్ర కథా నాయకుల సరసన నటించి స్టార్‌గా ఎదిగారు. తాజాగా జగపతిబాబుతో ఆమె 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టార్ హీరోలతో నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కృష్ణ, రజనీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్‌గా నటించినట్లు- చెప్పారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక తాను భర్తను కోల్పోయినప్పుడు సోషల్ మీడియాలో తనపై వచ్చిన న్యూస్‌పై మీనా అసహనం వ్యక్తంచేశారు. నా భర్త చనిపోయిన వారం తర్వాత నేను రెండో పెళ్లిచేసుకుంటున్నట్లు రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు. అని చాలా బాధపడ్డాను. ఆతర్వాత ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లిఅని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేదని తెలిపారు. 1986లో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి వచ్చిన మీనా తమిళంతో పాటు- తెలుగులోనూ అగ్ర హీరోల సరసన నటించారు. రజనీకాంత్, చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణ అందరితోనూ హిట్ సినిమాల్లో అలరించారు. కెరీర్‌లో మంచి అవకాశాలు వస్తున్నప్పుడే 2009లో విద్యాసాగర్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 2022లో అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మీనా 'మూకుతి అమ్మన్ 2'లో నటిస్తున్నారు. చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లలో ఉన్నామని తక్కువ అమౌంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను సంప్రదించేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్‌హిట్ అయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేది. కెరీర్‌లో వరుస అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్క రించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలోపెట్టుకున్నట్లు- తెలిపారు. వేరే వారితో సినిమా చేయలేమన్నారు. దీంతో అంగీకరించాను. జగపతిబాబు నాకు ఎప్పుడూ పోటీనే.. మీ పక్కన నేను వస్తుంటే నన్ను ఎవరూ చూసేవారు కాదు. అందరూ మిమ్మల్నే చూసేవారు' అంటూ మీనా సరదా సంగతులు పంచుకున్నారు. దివంగత నటి సౌందర్యతో తన అనుబంధాన్ని పంచుకొని మీనా ఎమోషనల్ అయ్యారు. ఆరోజు ఎన్నికల ప్రచారానికి సౌందర్యతో పాటు తాను వెళ్లాల్సిఉందని కాకపోతే షూటింగ్ కారణంగా కుదరక వెళ్లలేదన్నారు.

## దుల్కర్ మూవీలో పూజాహెగ్డే

**తాజాగా రమ్యకృష్ణ నటిస్తున్నట్లు ప్రకటన**

మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. దక్యూ41 వర్కింగ్ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్‌ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. మరో స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం ఉ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీ-వలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.

NINADAM CINEMA



## సపోర్ట్ లేకుంటే రాణించడం కష్టమే

**నటి ప్రియాంక చోప్రా మనోగతం**



చిత్రసీమలో బ్యాక్ గ్రౌడం సపోర్టు లేకుండా రాణించడం కష్టమే అని నటి ప్రయియాంక చోప్రా అభిప్రాయ పడ్డారు. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణసంస్థను ప్రారంభిం చడానికి గల కారణాన్ని వెల్లడించారు. తరతరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న వారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నిచడం నా అలవాటు. నేను ఇబ్బంది పడినట్లు- ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీకి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించానని ప్రియాంక తెలిపారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. 2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొద లుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఘ29లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

# శరవేగంగా పెద్ది సినిమా షూటింగ్

## దసరాకు మ్యూజికల్ సింగ్ విడుదలకు సన్నాహాలు

**గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్స్ట్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉర్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు.**



ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలనీ టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు- సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్లు-, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు-, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్లు- సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు- గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787